www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

ఆధ్యాత్మిక వైభవానికి అల్లీపురం వేదికగా
శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం..


3 లో..

పాలనలో సమన్వయ లోపం



4 లో..

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 244, ఆదివారం 4-10-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

ఆసుపత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

నిర్మాణం పూర్తయ్యే నాటికి... సిబ్బంది కొరత ఉండకూడదు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి

ప్రతివారం పురోగతిపై సమీక్ష నిర్వహించాలి



హైదరాబాద్, అక్టోబర్ 3:

ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజును ఆదేశించారు.

అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి

విద్య, వైద్య శాఖలపై సీఎంవో అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, అధికారులకు కీలక ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతివారం సమీక్ష నిర్వహించాలి

కలెక్టర్లతో పాటు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆస్పత్రులను సందర్శించాల్సిందేనని స్పష్టం చేశారు. జిల్లాస్థాయిలో ప్రతీ వారం సమీక్ష నిర్వహించాలని నిర్దేశించారు. సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను చేయాలన్నారు.

గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. త్వరలోనే ఏర్పాట్లను పరిశీలిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో ఎంపీ వేంనరేందర్‌రెడ్డి, సలహాదారు రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



పిల్లల ఆన్‌లైన్ భద్రతకు

ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్

రేవంత్ రెడ్డి

ఆన్‌లైన్‌లో పిల్లల సేఫ్టీ.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు.. మహిళలు, పిల్లల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని వెల్లడి

సైబర్ క్రైమ్‌కు 1930, చైల్డ్ హెల్ప్‌లైన్‌కు 1098 నంబర్లు గుర్తుంచుకోవాలని సూచన

హైదరాబాద్, అక్టోబర్ 3:

డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు ..మిగతా 2లో



ఆసియా క్రీడల్లో... భారత్‌కు

పతకాల పంట

క్రికెట్ లో పాకిస్తాన్‌పై 13 పరుగుల తేడాతో విజయం

21 స్వర్ణాలు సహా 85 పతకాలు

4వ స్థానంలో నిలిచిన భారత్

చివరిరోజూ భారత్‌కు పథకాల పంట

ముగిసిన జపాన్ ఆసియా క్రీడలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3

రెండు రోజుల క్రితం పతకాల పట్టికలో భారత్ టాప్-10లో కూడా లేదు. తర్వాత పుంజుకొని టాప్-5లోకి దూసుకొచ్చింది. ఆరంభంలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా.. చివరి రెండు రోజుల్లో భారత క్రీడాకారులు అద్భుతాలు చేశారు. వరుసగా స్వర్ణాలు సాధిస్తూ పతకాల వేటలో కొత్త ఊపు తీసుకొచ్చారు. హాకీ, క్రికెట్ నుంచి ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్ వరకు సత్తా చాటారు. మొత్తంగా 21 స్వర్ణాలు సహా 85 పతకాలతో ఆసియా క్రీడల ప్రస్థానాన్ని 4వ స్థానంతో ముగించారు. కొన్ని విభాగాల్లో నిరాశ ఎదురైనా మరికొన్ని క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించారు.ఆసియా క్రీడల్లో భారత్ ప్రస్థానం ఒడుదొడుకులతో సాగింది. గురువారం నాటికి ఖాతాలో 10 స్వర్ణాలు మాత్రమే ఉన్నాయి. పతకాల పట్టికలో టాప్-10 కింద నిలిచింది. అయితే చివరి రెండు రోజుల్లో సీన్ మారిపోయింది. క్రికెట్, హాకీ జట్లు పసిడి పతకాలు సాధించాయి. ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్‌లోనూ భారత క్రీడాకారులు మెరిశారు. దీంతో చివరి రెండు రోజుల్లోనే మరో 11 స్వర్ణాలు ఖాతాలో చేరాయి. భారత్ టాప్-5లోకి దూసుకొచ్చింది.ఈసారి భారత హాకీ జట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళల జట్టు 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ స్వర్ణం గెలుచుకుంది. పురుషుల జట్టు కూడా మలేసియాపై 5-1తో ఘన విజయం సాధించి టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఒకే ఆసియా క్రీడల్లో పురుషులు, మహిళల జట్లు స్వర్ణాలు గెలవడం ఇదే తొలిసారి. ఈ విజయాలతో రెండు జట్లూ 2028 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్సుకు నేరుగా అర్హత సాధించాయి. క్రికెట్‌లోనూ పురుషులు, మహిళలు స్వర్ణాలు గెలిచి భారత్ ఖాతాలో పసిడి పతకాలు జమ చేశారు. కబడ్డీలోనూ ఇరు జట్లు స్వర్ణ విజేతలుగా నిలిచాయి. ఆర్చరీలో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేశారు.

ప్రభుత్వ రవాణా మరింత సులభతరం

ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ కొనుగోలు చేసి ప్రయాణించిన తెలంగాణ మంత్రులు

డే పాస్‌తో ఆర్టీసీ బస్సు, మెట్రో రైలులో ప్రయాణించిన మంత్రులు

బస్సులో బేగంపేట మెట్రోకు చేరుకున్న మంత్రులు

జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణం



హైదరాబాద్, అక్టోబర్ 3

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పలువురు మంత్రులతో కలిసి ఈరోజు మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ రవాణాను మరింత సులభతరం చేయడం కోసం ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ తీసుకొచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో దీనిని ఆటోలు, క్యాబ్‌లకు అనుసంధానించే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. శనివారం ..మిగతా 2లో

22ఎ సమస్యల పరిష్కారంపై

నిరంతరం మానిటరింగ్

నాలా రుసుము చెల్లింపుతో... భూముల రిజిస్ట్రేషన్లు

ముఖ్యమంత్రి హామీల అమలు, ఉత్తర్వులు జారీ

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 3 :

కొన్ని దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సంక్లిష్టమైన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వ్యవసాయ భూములుగా ఉన్న పట్టా భూములు, అనంతరం నివాస వినియోగంలోకి వచ్చినప్పటికీ నాలా ప్రక్రియ పూర్తికాక రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ శనివారం మెమరీ జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు మెమరీ నెంబర్ 48062/భూజ/ఎ 1/2026 ద్వారా జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నాలా ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్ల రెవెన్యూ రికార్డుల్లో వ్యవసాయ భూమిగానే ఉండి, 22 ఎ, లో ఉన్న నివాస పట్టా భూముల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ..మిగతా 2లో





వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు : అక్బరుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్, అక్టోబర్ 3:

వచ్చే ఎన్నికల్లో పోటీ అంశంపై ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు అని వ్యాఖ్యానించారు. పాతబస్తీ రాజకీయాల్లో కీలక నేతగా గుర్తింపు పొందిన ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు తెరలేపాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానో లేదో తెలియదని, ప్రస్తుతానికి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన కూడా లేదని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. 'నేను ముసలోడిని అయిపోయాను. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు. అసలు పోటీ చేయాలనే ఆలోచన కూడా లేదు' అని అన్నారు. అక్బరుద్దీన్ ఓవైసీ ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్(ఎంఐఎం) పార్టీ ..మిగతా 2లో

భద్రాద్రి న్యూస్
www.bhadradrinews.com
తెలుగు దినపత్రిక
Follow : @bhadradrinews
ఆదివారం
4 అక్టోబర్ , 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

అనంతగిరి బస్సు ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అండ

బాధితుల చికిత్స కోసం రూ.2 లక్షలు చెల్లింపు.. వైద్య ఖర్చులు భరిస్తానని హామీ

పటాన్ చెరు, అక్టోబర్ 3 :

అనంతగిరి బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వికారాబాద్‌లోని ఈషా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పటాన్ చెరు మండలం క్యాసారం గ్రామానికి చెందిన క్షతగాత్రులను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రి యాజమాన్యానికి రూ. 2 లక్షల మొత్తాన్ని చెల్లించారు. క్షతగాత్రులు పూర్తిగా కోలుకునే వరకు అవసరమైన వైద్య సేవలు అందించాలని, వారిని కంటికి రెప్పలా చూసుకోవాలని





ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వైద్యులకు సూచించారు. అవసరమైన వైద్య ఖర్చులను తానే భరిస్తానని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారికి అండగా నిలుస్తామని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆకాంక్షించారు.

3 శాతం ఉన్నోళ్లు ఏలాలా?
70 శాతం ఉన్న బీసీలు ఓట్లేసి చావాలా?





గద్వాల దొరల రాజకీయంపై తీన్మార్ మల్లన్న తీవ్రగ్రహారం!

గద్వాలలో 1.77 లక్షల బీసీ ఓట్లు ఉంటే.. 10 వేల ఓట్లు ఉన్నోళ్లు పెత్తనం చేస్తారా?

రాత్రి పూట రాజకీయ దొంగలంతా ఒకటై బీసీ బిడ్డ సరితను ఓడించారు!

పార్టీల జెండాలు మార్చే నాయకులకు గుణపాఠం చెప్పాలి

బీసీ రిజర్వేషన్లు అమలులో ప్రభుత్వం విఫలం

బీసీల రాజ్యాధికారం సాధించి తీరుతాం: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హెచ్చరిక

గద్వాల , ఆగస్టు3:

"గద్వాల నియోజకవర్గాన్ని తమ తాతముత్తాతల నుంచి వచ్చిన సొంత జాగీరులా భావిస్తూ, కొద్దిపాటి జనాభా ఉన్న వర్గాలు దశాబ్దాలుగా పెత్తనం చెలాయిస్తుంటే.. 70 శాతానికి పైగా ఉన్న బీసీలు కేవలం ఓట్లేసే బానిసలుగా మిగిలిపోవాలా?" అని ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకుడు తీన్మార్ మల్లన్న నిప్పులు చెరిగారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార పాదయాత్ర శనివారం ఆత్మకూర్ మండలం నుంచి బయలుదేరిన పాదయాత్రగా గద్వాల మండలం కొత్తపల్లి మీదుగా గద్వాల పట్టణానికి చేరుకుంది. ముందుగా గద్వాల కోటలోని ఎంఏఎల్ డి కళాశాలను సందర్శించి అక్కడ ప్రిన్సిపల్, అధ్యాపక బృందాని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సాయంత్రం కృష్ణవేణి చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో తీన్మార్ మల్లన్న మాట్లాడారు.గద్వాల గడ్డపై బహుజనుల రాజ్యాధికారం సాధించే వరకు విశ్రమించేది లేదని, ఈ రెడ్ల పాలనకు చరమగీతం పాడక తప్పదని హెచ్చరించారు. "గద్వాలలో మొత్తం 2,56,644 ఓట్లు ఉంటే, అందులో ఏలేటోళ్ల (రెడ్డి) ఓట్లు కేవలం 10,174 మాత్రమే ఉన్నాయని, మరి 1,77,781 ఓట్లు (70%) ఉన్న బీసీలు ఎందుకు పాలకులు కాలేకపోతున్నారు? నూటికి 3 శాతం కూడా లేనోళ్లు అధికారాన్ని వెలగబెడుతుంటే, 70 శాతం ఉన్న బహుజన బిడ్డల భవిష్యత్తు నాశనమైపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

గద్వాలలో రెడ్లు

"స్వార్థం కోసం, పదవుల కోసం పొద్దున బిజెపి, మధ్యాహ్నం కాంగ్రెస్, రాత్రికి బిఆర్ఎస్, సమాజ్‌వాదీ పార్టీలంటూ జెండాలు మారుస్తున్నారని, 'ఇక్కడ మారేది కేవలం పార్టీల రంగులు, జెండాలు మాత్రమే అని పోటీ చేసే రాజకీయ దొంగల ముఖాలు మాత్రం మారడం లేదు'" అని ఘాటుగా విమర్శించారు.

"గత 2023 ఎన్నికల్లో 70% బీసీ ఓటర్లు ఉండి, మన బీసీ బిడ్డ సరిత పోటీ చేస్తే.. పగటి పూట ప్రత్యర్థులుగా నటించే రాజకీయ దొంగలంతా రాత్రి వేళల్లో ఒక్కటయ్యారు అని, చీకటి ఒప్పందాలు చేసుకుని బీసీ బిడ్డను కుట్రపూరితంగా ఓడించారు" అని ఆరోపించారు. ఇకపై బీసీలు చూస్తూ ఊరుకోరు. ఓటును కేవలం కాగితం ముక్కలా కాకుండా, రెడ్లు, వెలమ దొరల పెత్తనాన్ని కూల్చే ఆయుధంగా మలచాలి అని, బీసీ సమాజం ఐక్యంగా లేకపోతే మన పిల్లల భవిష్యత్తు పాడువుతుందని ఐక్యపోరాటంతోనే గద్వాలలో చారిత్రాత్మక మార్పు సాధ్యమవుతుంది" అని పిలుపునిచ్చారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అ మలులో భాగంగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయకుండా హైకోర్టులో కేసులు వేయించారని, వాల్మీకి బోయలను ఎస్టీలో, ముదిరాజ్‌లను బీసీ--డీ నుంచి బీసీ-- ఏలో మారుస్తారని చెప్పిన మాటలు ఎక్కడని సీఎం రేవంత్‌రెడ్డిపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే బీసీల కులగణన పేరుతో అసెంబ్లీలో దొంగ బిల్లుపెట్టి రెడ్డిలతో హైకోర్టులో కేసులు వేసి ఆపేశారని మండిపడ్డారు. 42శాతం కాంట్రాక్ట్‌లను బీసీలకు ఇస్తామని చెప్పి రెడ్లకు అప్పగించారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి ఏడాదికి రూ. 20వేల కోట్లు కేటాయిస్తామని.. ఇంతవరకు రూ. 2వేల కోట్లు ఖర్చు చేయలేదన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేసి రెడ్లకు మేలు కలిగించారన్నారు. అసెంబ్లీలో బిల్లు పెడితే రిజర్వేషన్ల విషయంలో ప్రతిపక్ష నాయకులు రావడంలేదని సాకులు చెబుతున్నారన్నారు. అసెంబ్లీ దగ్గర షర్టులిప్పి వెలమ రాజ్యం రావాలని ఓవైపు బీఆర్ఎస్ నాయకుల ధర్నాలు.. మరోవైపు 2034 వరకు నేనే సీఎం అంటూ రేవంత్‌రెడ్డితో ప్రగల్భాలు కలపడం, ఇక బీసీలకు రాజ్యాధికారం అక్కర్లేదా అంటూ మండిపడ్డారు. 1952నుంచి ఇప్పటి వరకు గద్వాలలో ఒక్కసారి గట్టు భీముడు ఎమ్మెల్యే అయ్యాడని ఆ తర్వాత రెడ్లపాలన సాగిందన్నారు. గద్వాలలో ఇదే చివరి ఎమ్మెల్యే అని 2028లో బీసిలదే రాజ్యమన్నారు.

22ఎ సమస్యల పరిష్కారంపై
నిరంతరం మానిటరింగ్

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం గుర్తించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఆయా దరఖాస్తులను రెవెన్యూ రికార్డులు, భూమి హక్కులు, క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం నాలా రుసుము, ఇతర ప్రభుత్వ రుసుములను వసూలు చేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు. ప్రజలు తమ భూముల రిజిస్ట్రేషన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా పారదర్శకంగా, కాలపరిమితిలో ప్రక్రియ పూర్తి చేయాలని అర్హత ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, ప్రభుత్వానికి అమలు పురోగతిపై నివేదిక సమర్పించాలని కలెక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. ఏళ్ల తరబడి తమ సొంత ప్లాట్లను విక్రయించుకోలేక, రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్న సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిర్ణయం వల్ల ఉపశమనం లభిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. శనివారం రెవెన్యూ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 22ఎ సమస్యల పరిష్కారం కోసం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలయ్యే విధంగా నిరంతరం మానిటరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాకోణంలో ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని అమలు చేయాల్సిన కనీస బాధ్యత అధికారులపై ఉందని ఆ బాధ్యతను అధికారులు సరైన విధంగా నిర్వర్తిస్తే సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని అన్నారు. ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అధికారులు చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా అమలు చేయాలని ఆదేశించారు. గత నెల 16వ తేదీన శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 22-ఎ సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలకు అనుగుణంగా సహచర మంత్రులతో చర్చించి 22ఎ తో ముడిపడి ఉన్న 10 నుంచి 12 సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. శాసనసభ లో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఎ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశాం. ఆ తర్వాత జి.ఓ 118, జి.ఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెవటరీలను జారీ చేశాం. 22-ఎ జాబితాలో ఉన్నప్పటికీ జిహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ, డిటిసిపి, మున్సిపల్ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తూ ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చాం. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారానికి స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశాం. ఆ క్రమంలోనే తాజాగా నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ మెవటరీ జారీ చేశామని వెల్లడించారు.

పిల్లల ఆన్‌లైన్ భద్రతకు
ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్

మొదటి పేజీ తరువాయి...

జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సూచించారు. మహిళలు, పిల్లల సంరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా న్యాయ సేవలను రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సీఎం కీలక సూచనలు చేశారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను గమనించేటప్పుడు తీర్పులిచ్చేలా కాకుండా ఆసక్తిగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. "క్యూరియస్‌గా ఉండండి, జడ్జ్‌మెంటల్‌గా కాదు" అని ఆయన హితవు పలికారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం 1098 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే భరోసా సెంటర్లు, దేశంలోనే మొదటి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు, సైబర్‌హర్ యాప్ వంటివి సమర్థంగా పనిచేస్తున్నాయని సీఎం గుర్తుచేశారు.

ప్రభుత్వ రవాణా మరింత సులభతరం

మొదటి పేజీ తరువాయి...

డే పాస్‌తో మంత్రులతో కలిసి ఆయన ఆర్టీసీ బస్సులో బేగంపేట మెట్రో స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా తనతో పాటు ప్రయాణించిన మంత్రులకు, భట్టి విక్రమార్క కాంబో పాస్ కొనుగోలు చేశారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం, ప్రజా రవాణా వైపు ప్రయాణికులను ఆకర్షితులను చేయడం కోసం ఈ పాస్ తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ప్రస్తుతం వీటిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని తెలిపారు. కాంబో పాస్‌పై ప్రయాణించిన మంత్రుల్లో వివేక్, అజారుద్దీన్ తదితరులు ఉన్నారు.



రుసుముల దోపిడి నిబంధనలు గాలికి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా అక్టోబర్ 3 :

ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల రుసుముల వసూళ్లపై నియంత్రణ లేకుండా పోయింది ముక్కు పిండి తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు వాటికి సంబంధించిన లెక్కలు చూపడంలో అడ్డదారులు వెతుకుతున్నాయి వార్షిక పాలన నివేదిక ఆదాయం ఆడిట్ నివేదికలు రుసుముల వివరాలు సమర్పించాలని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశించిన మెజార్టీ బడుల యాజమాన్యాలు ఈ విషయాన్ని పెడచేవిన పెడుతున్నాయి.

ఆదేశించిన అంత గోప్యమే

ఏటా పాఠశాలలో యాజమాన్యాలు విద్యార్థుల నుంచి వసూలు చేసే రుసుముల ద్వారా పొందిన ఆదాయం నిర్వహణ ఖర్చులు సిబ్బంది జీతాలు తదితర అంశాలు సంబంధించిన వివరాలను ఆడిట్ నివేదికలు పొందుపరిచి వాటిని విద్యాశాఖ పోర్టల్ లో నమోదు చేయాలి. 2023-24 2024-25 2025-26 విద్యా సంవత్సరాల వార్షిక పరిపాలన నివేదికలు ఆడిట్ నివేదికలు ఆన్లైన్లో సమర్పించాలని గత నెలలో విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.రెండుసార్లు వెయిటింగ్ నమోదు గడువు ముగిసిన స్పందించిన బదులు పదుల సంఖ్యలోనూ ఉండడం గమనర్హం

రుసుముల దోపిడి నిబంధనలు గాలికి

జిల్లాలో ప్రవేట్ పాఠశాలలో ఏ తరగతికి ఎంత రుసుము వసూలు చేయాలన్న విషయంలో నోటీసు బోర్డులతో అధికార వెబ్సైట్ యాజమాన్యాలు ప్రదర్శించే నిబంధన ఉంది జిల్లాలో ఈ నిబంధన అమలైంది లేదు. అధికారులు ఎక్కడ పర్యవేక్షించిన దాఖాలలు కనిపించడం లేదు. బాహటంగానే వివరాలను ప్రదర్శిస్తే రుసుముల దోపిడీ ఎక్కడ బయటపడతాయని భయంతో వాటిని ప్రదర్శించడం లేదు విద్యాశాఖ పోర్టల్ లో నమోదు చేయడం లేదు. జిల్లాలు తక్కువ సంఖ్యలు ప్రైవేట్ పాఠశాలలు ఆడిట్ రుసుముల వివరాలు అప్లోడ్ చేశాయి. అందులో పేర్కొన్న రుసుం వివరాలు క్షేత్రస్థాయిలో వసూలు చేస్తున్న రుసుములకు భిన్నంగా ఉన్నాయి.

అధికారులు స్పందిస్తేనే

జిల్లా విద్యాశాఖ ప్రైవేట్ పాఠశాల పర్యవేక్షించడంపై దృష్టి సారించకపోవడం వాటి కలిసి వస్తుంది. సంబంధిత అధికారులు స్పందించిన వివరాలను నమోదు చేయని పాఠశాలలకు చర్యలకు ఉపక్రమిస్తే ఈ ప్రక్రియ విజయవంతమైన అవకాశం ఉందని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు



ప్రజల జేబుకు చిల్లు
వ్యాపారుల జేబులు ఫుల్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా , అక్టోబర్ 3 :

ఉమ్మడి జిల్లా పరిధిలో స్టాంప్ పేపర్ విక్రయదారులు స్టాంప్ పేపర్ వివిధ ఆస్తి, ఇతర ఒప్పందాలకు, ఇద్దరి మధ్య వ్యాపార లావాదేవీలకు వాడుతుంటారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి స్టాంప్ పేపర్ పై ఎంత ధర ఉంటే అంతే తీసుకోవాలి. ఇందులో నుంచి విక్రయించే వారికి ప్రభుత్వం ఐదు శాతం దబ్బు ఇస్తుంది. అయితే ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా డబ్బులు డిమాండ్ చేసి ప్రజల జేబులోకి చిల్లులు పెడుతున్నారు. ఇదేమిటి అని అడిగిన వారికి ఇది ఇంతే ఇష్టం ఉంటే తీసుకోండి లేదంటే లేదు అని చెబుతున్నారని విక్రయిదారులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న మా ప్రతినిధి స్టాంపు వెండర్ సంప్రదించగా ప్రజలు ఆరోపించిన ఆరోపణలు మా ప్రతినిధికి ఎదురు కావడం విశేషం 20 రూపాయల స్టాంప్ పేపర్ కి 30 రూపాయలు, 50 రూపాయల స్టాంప్ పేపర్ కి 70 రూపాయలు, 100 రూపాయల స్టాంప్ పేపర్ కి 130 రూపాయలు తీసుకుంటున్నారు. వీటిని అమ్మడానికి రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంది. కేవలం అనుమతి ఉన్న వారికి మాత్రమే స్టాంప్ పేపర్ విక్రయిస్తుంది. అయినా వారిపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో పేపర్ విక్రయదారులు అందిన కాడికి దండుకుంటున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 14 రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉన్నాయి కార్యాల పరిసర ప్రాంతాల్లో 250 మంది స్టాంపు వైపర్ విక్రయదారులు ఉన్నారు వీరు ప్రతిరోజు సగటు ఒక్కరు 20 వరకు విక్రయిస్తారు ఇలా ఒక్కరి 20 అంటే మొత్తం 258 మంది విక్రయిస్తే ప్రతిరోజు 5160 స్టాంప్ పేపర్లు అమ్ముడుపోతాయి ఇందులో చాలామంది అధికంగా దండుకుంటున్నారు

రూపాయి 40 వరకు అధికంగా

అన్ని రకాల స్టాంప్ పేపర్లపై ఉన్న దానికంటే 30 రూపాయల నుంచి పరిస్థితిని బట్టి 40 రూపాయల వరకు అదనంగా తీసుకుంటున్నారు. ఈ లెక్క సగటున స్టాంప్ పేపర్ పై 30 రూపాయల అదనంగా తీసుకుంటున్నారని అనుకుంటున్నా ప్రతిరోజు 1,54,800 అవుతుంది. స్టాంప్ పేపర్ విక్రయించడం ద్వారా ప్రభుత్వానికి వస్తున్న మొత్తం కంటే వీరి అవినీతి అధికంగా ఉంది నెలకు సెలవు రోజును తీసివేయగా రూపాయలు 38 లక్షల 70 వేల వరకు అవుతుంది. ఏటా రూపాయలు 4.64 కోట్లకు పైగా అమాయక ప్రజలపై భారం పడుతుంది. ఇకనైనా అధికారులు పర్యవేక్షించి ఆకస్మిక తనిఖీలు చేపట్టి అధిక ధరలు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు

మొదటి పేజీ తరువాయి...

శాసనసభాపక్షనేత. చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన వరుసగా శాసనసభ్యుడిగా ఎన్నికవుతున్నారు. 1999లో చాంద్రాయణగుట్ట నుంచి తొలిసారి శాసనసభకు ఎన్నికైన ఆయన 2004, 2009,2014, 2018, 2023 ఎన్నికల్లో విజయం సాధించారు. సుదీర్ఘకాలం పాటు రాజకీయాల్లో కొనసాగిన ఆయన తాజాగా చేసిన వ్యాఖ్యలు రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

తెలంగాణ రక్షణ సేనతోనే సామాజిక న్యాయం సాధ్యం

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..
- పాంచజన్య ఆశయాలతో భద్రాద్రిలో పార్టీ విస్తరణ
- జిల్లా అధ్యక్షుడు సముద్రాల క్రాంతికుమార్



కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 3(భద్రాద్రిన్యూస్) :-తెలంగాణలో సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం సాధించడమే తెలంగాణ రక్షణ సేన ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సముద్రాల క్రాంతికుమార్ అన్నారు. ఇటీవల జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ఆయన జిల్లాకు వచ్చిన సందర్భంగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. విద్యానగర్ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరిన క్రాంతికుమార్.. పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రక్షణ సేన ప్రకటించిన పాంచజన్య ఆశయాలు, పథకాల అమలుకు పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడమే తన ప్రధాన కర్తవ్యమన్నారు. రాబోయే కాలంలో పాంచజన్య లక్ష్యాల అమలుకు తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వ ఏర్పాటు అవసరమని పేర్కొన్నారు. ఇందుకోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పార్టీని గ్రామస్థాయి నుంచి విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

పాంచజన్యమే కార్యాచరణకు పునాది:
తెలంగాణ రక్షణ సేన ప్రకటించిన 'పాంచజన్యం'లోని ఐదు ప్రధాన అంశాల ఆధారంగా పార్టీ కార్యాచరణ కొనసాగుతుందని క్రాంతికుమార్ తెలిపారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తామని అన్నారు. ఈ అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తమతో కలిసి పనిచేసే యువతకు పార్టీలో తగిన అవకాశం కల్పిస్తామని చెప్పారు. జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణం, మండలంలో పార్టీ విస్తరణకు చర్యలు చేపడతామని తెలిపారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు, విద్యార్థులను పార్టీతో అనుసంధానిస్తూ కేడర్‌ను సమన్వయం చేసుకుంటామని వెల్లడించారు. సింగరేణి కార్మికుల సమస్యలతో పాటు గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల సమస్యలు, కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై ప్రజల తరఫున పోరాటం చేస్తామని క్రాంతికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.వీరన్న, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి చైతన్య, కార్మిక విభాగం జిల్లా నాయకుడు వాంకుడోత్ రవి, విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు లకావత్ సురేష్, ఇల్లందు ఇన్‌చార్జి రామకృష్ణ, అశ్వారావుపేట ఇన్‌చార్జి సోడెం వెంకట్, జిల్లా నాయకులు ముసలం రామకృష్ణ, ఖలీల్, పృథ్వీరాజ్, పవన్ నాయక్, ఆది, రాంబాబు, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతతోనే సమర్థవంతమైన పాలనకు పునాది

- కొత్తగూడెం ఏరియాలో స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 6.0 ప్రారంభం
- కార్యాలయాలు, పరిసరాల పరిశుభ్రతతో పాటు పారదర్శక సేవలకు ప్రాధాన్యం
- జీఎం సీహెచ్ వెంకటరమణ



కొత్తగూడెం సింగరేణి , అక్టోబర్ 3 (భద్రాద్రిన్యూస్): కేంద్ర ప్రభుత్వం, కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 6.0 కార్యక్రమాన్ని కొత్తగూడెం ఏరియాలో ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్ వెంకటరమణ శుక్రవారం ప్రారంభించారు. అక్టోబర్ 2 నుంచి 31వ తేదీ వరకు ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జీఎం సీహెచ్ వెంకటరమణ మాట్లాడుతూ.. స్వచ్ఛతతో పాటు కార్యాలయాల్లో పారదర్శకత, సమయపాలన, సమర్థవంతమైన కార్యనిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు, ఉద్యోగులకు సూచించారు. కార్యాలయాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఫైళ్లను సకాలంలో పరిష్కరించాలని, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఉద్యోగులు, పౌరులకు సౌకర్యవంతమైన, పారదర్శక సేవలు అందించడం ద్వారా స్పెషల్ క్యాంపెయిన్ 6.0ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు పనిచేసే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించవచ్చన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా



పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగంగా సంవత్సరానికి 100 గంటలు, ప్రతిరోజూ కొంత సమయం శ్రమదానానికి కేటాయించి స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 6.0 ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం ఎం.గోవిందరావు, గుర్తింపు సంఘం ప్రతినిధి సందేబోయిన శ్రీనివాస్, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, ఏజీఎం (ఈడీఎం) వి.రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి తలకు తీవ్ర గాయాలు

- అత్యవసర మెదడు శస్త్రచికిత్సతో ప్రాణాలు కాపాడిన మలక్‌పేట్ యశోదా వైద్యులు

ఖమ్మం ప్రతినిధి , అక్టోబర్ 3 (భద్రాద్రిన్యూస్):
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మెదడులో రక్తస్రావం, వాపు, మాస్ ఎఫెక్ట్, మిడ్‌లైన్ షిఫ్ట్‌తో ప్రాణాపాయ స్థితికి చేరుకున్న 29 ఏళ్ల యువకుడికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడారు. అనంతరం రోగి కోలుకున్న తర్వాత తొలుత తొలగించిన పుర్రె ఎముక భాగాన్ని తిరిగి అమర్చి క్రానియోప్లాస్టీ శస్త్రచికిత్సను కూడా విజయవంతంగా పూర్తి చేశారు. ఖమ్మం జిల్లా అశ్వాపురానికి చెందిన చింతల సురేష్ రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రమైన ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజ్యూరీతో ఆసుపత్రికి చేరుకున్నారు. వైద్య పరీక్షల్లో లెఫ్ట్ ఫ్రంటల్ సబ్‌డ్యూరల్ హెమరేజ్, హెమరేజిక్ కంట్యూషన్, మాస్ ఎఫెక్ట్, మిడ్‌లైన్ షిఫ్ట్‌తో పాటు మెదడులో విస్తృతంగా వాపు, పలు ప్రాంతాల్లో రక్తస్రావం, పుర్రె ఎముకలకు ఫ్రాక్చర్లు ఉన్నట్లు గుర్తించారు. రోగి పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో వైద్యులు వెంటనే లెఫ్ట్ ఫ్రంటో-టెంపోరో-పెరైటల్ డీకంప్రెసివ్ క్రానియెక్టమీ నిర్వహించారు. ఇందులో భాగంగా మెదడుపై ఒత్తిడిని తగ్గించేందుకు పుర్రెలోని కొంత భాగాన్ని తొలగించి, రక్తస్రావాన్ని తొలగించడంతో పాటు



అవసరమైన ఇతర శస్త్రచికిత్సా ప్రక్రియలు చేపట్టారు. తొలగించిన బోన్ ఫ్లాప్‌ను పొత్తికడుపు ముందు భాగంలోని అబ్డామినల్ వాల్‌లో భద్రపరిచారు.
తొలి శస్త్రచికిత్స అనంతరం సురేష్ క్రమంగా కోలుకున్నారు. అనంతరం పుర్రెలో ఏర్పడిన లోపాన్ని సరిచేసేందుకు సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. శ్రీనివాస్ బొట్ల పర్యవేక్షణలో జనరల్ అనస్థీషియా కింద క్రానియోప్లాస్టీ నిర్వహించారు. పొత్తికడుపులో భద్రపరిచిన బోన్ ఫ్లాప్‌ను తిరిగి పుర్రెకు అమర్చి, టైటానియం ప్లేట్లు, స్క్రూలతో స్థిరపరిచారు. శస్త్రచికిత్స అనంతరం రోగికి ఫిజియోథెరపీతో పాటు అవసరమైన యాంటీబయాటిక్స్, యాంటీఎపిలెప్టిక్స్, అనాల్జెసిక్స్ తదితర చికిత్స అందించారు. డిశ్చార్జ్ సమయానికి సురేష్ పూర్తి స్పృహలో ఉండటంతో పాటు వైద్యుల ఆదేశాలకు స్పందించే స్థితిలో ఉన్నారు. ఆయన గ్లాస్గో కోమా స్కేల్ ఐ15/15 (జు4ఒ5వీ6)ఐగా నమోదైంది. శస్త్రచికిత్స గాయం కూడా ఆరోగ్యకరంగా ఉండటంతో వైద్యుల సూచనల మేరకు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.
సత్వర వైద్యం కీలకం : డా. శ్రీనివాస్ బొట్ల మాట్లాడుతూ, తీవ్రమైన ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజ్యూరీలో మెదడులో రక్తస్రావం, వాపు, మాస్ ఎఫెక్ట్, మిడ్‌లైన్ షిఫ్ట్ వంటి సమస్యలు ఏర్పడినప్పుడు మెదడుపై ఒత్తిడిని తగ్గించేందుకు డీకంప్రెసివ్ క్రానియెక్టమీ అవసరమయ్యే పరిస్థితులు ఉంటాయని తెలిపారు. ఈ కేసులో తొలగించిన బోన్ ఫ్లాప్‌ను సురక్షితంగా భద్రపరిచి, రోగి కోలుకున్న అనంతరం తిరిగి అమర్చి క్రానియోప్లాస్టీ నిర్వహించినట్లు వివరించారు.
రోడ్డు ప్రమాదాలు, ముఖ్యంగా తలకు తీవ్రమైన గాయాలు సంభవించినప్పుడు సత్వర స్పందన, సమయానికి సరైన వైద్యం, అధునాతన న్యూరో సర్జికల్ చికిత్స ఎంతో కీలకమని తెలిపారు. తీవ్రమైన తల గాయం అనంతరం స్పృహ కోల్పోవడం, పదేపదే వాంతులు, తీవ్రమైన తలనొప్పి, ఫిట్స్ (సీజర్స్), అధిక నిద్రమత్తు వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే న్యూరో వైద్యులను సంప్రదించాలని యశోదా ఆసుపత్రి యాజమాన్యం సూచించింది.

ఆధ్యాత్మిక వైభవానికి అల్లీపురం వేదికగా శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం..

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావులి
- 20 ఎకరాల్లో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం
- ఈ నెల 12న అంగరంగ వైభవంగా భూమి పూజ
- అమరావతిలోని ఆలయ నమూనాలో ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణం
- ఖమ్మం ఆధ్యాత్మిక, పర్యాటక అభివృద్ధికి ఆలయ నిర్మాణాలు దోహదం
- భూమిపూజ కార్యక్రమానికి భక్తులు, అన్ని సంఘాలు పెద్ద ఎత్తున తరలిరావాలి

ఖమ్మం ప్రతినిధి , అక్టోబర్ -3 (భద్రాద్రిన్యూస్): ఖమ్మం నగరంలో ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంపొందించేలా అల్లీపురంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. భద్రాద్రి రాముడు కొలువైన ఖమ్మం జిల్లాలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఖమ్మం నగరంలోని అల్లీపురం వద్ద టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ స్థలాన్ని శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి కేటాయించిన భూమి విలువ సుమారు రూ.100 కోట్ల వరకు ఉంటుందని అన్నారు. భూసేకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ నిర్మాణానికి ఎంతో భక్తి భావంతో ఆమోదం తెలిపారని మంత్రి పేర్కొన్నారు. టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు సహకారంతో ఆలయ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేలా సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.
ఈ నెల 12న అంగరంగ వైభవంగా భూమి పూజ:
శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఈ నెల 12న అల్లీపురం వద్ద ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. అమరావతిలోనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నమూనాలోనే అల్లీపురంలో ఆలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఆగమ శాస్త్ర నిబంధనలకు అనుగుణంగా ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. భూమిపూజ కార్యక్రమానికి ఖమ్మం నగరంలోని అన్ని సంఘాలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఖమ్మం నగరం నుంచే కాకుండా నల్గొండ, వరంగల్ తదితర జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా భూమి పూజ



కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి సూచించారు. మీడియా ప్రతినిధులు ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.
ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ఖమ్మం:
ఖమ్మం నగరంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ఆలయం, స్వామి నారాయణ విద్యా సంస్థ, తదితర నిర్మాణాలు జరుగుతున్నా యని మంత్రి తెలిపారు. వీటితో ఖమ్మం నగరంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపొందడంతో పాటు పర్యాటక రంగానికి కూడా ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. పర్యాటక రంగానికి ఉపయోగపడే విధంగా విశాలమైన పార్కింగ్ సౌకర్యంతో హరిత హోటల్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు.
భూసేకరణ పూర్తి చేసిన అదనపు కలెక్టర్‌కు అభినందనలు :
ధంసలాపురం ఎగ్జిట్, ఇంటిగ్రేటెడ్ స్కూల్, స్వామి నారాయణ విద్యా సంస్థలు ఇస్కాన్ ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన భూసేకరణను రైతులను ఒప్పించి విజయవంతంగా పూర్తి చేసిన అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిని మంత్రి అభినందించారు. రైతులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు.
ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి స్థలాన్ని గుర్తించాలి :
ఖమ్మం నగరానికి సంబంధించి ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. కార్యాలయ నిర్మాణానికి అనువైన ప్రాంతాన్ని గుర్తించి, అవసరమైన స్థల సేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
నగర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి :
ఖమ్మం నగరంలో చేపడుతున్న రోప్‌వే, కేబుల్ బ్రిడ్జి, మెడికల్ కాలేజీ, మున్నేరు రిటైనింగ్ వాల్, తదితర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భవిష్యత్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఆయా అభివృద్ధి పనులను ప్రారంభించేలా పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఖమ్మం నగర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు సమన్వయంతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం ప్రాంతంలో గుర్తించిన అక్రమ మైనింగ్‌పై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.
భూమి పూజకు పటిష్ట ఏర్పాట్లు: మున్సిపల్ కమిషనర్
ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి నిర్వహించనున్న భూమిపూజ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పటిష్టంగా చేపడతామని తెలిపారు. స్వామివారి దయతో ఆలయ నిర్మాణ పనులను రికార్డు సమయంలో పూర్తి చేసి ఖమ్మం నగరానికి తలమానికంగా నిలిచేలా కృషి చేస్తామని అన్నారు.
ఆధ్యాత్మిక ప్రాంగణంగా అల్లీపురం: సుడా చైర్మన్
అల్లీపురం ప్రాంతం మొత్తం శ్రీ వెంకటేశ్వర స్వామి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకునేలా ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 12న నిర్వహించనున్న భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆలయ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు టీటీడీ చైర్మన్‌తో సమన్వయం చేస్తున్నారని తెలిపారు.
తిరుమల ఆధ్యాత్మిక ప్రతిబింబంగా ఆలయం: రాయల నాగేశ్వరరావు
తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్యాత్మిక ప్రతిబింబించేలా అల్లీపురంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం జరుగుతుందని తెలిపారు. స్వామి నారాయణ ఆలయం, మెడికల్ కాలేజీ, ఇస్కాన్ ఆలయం, తదితర నిర్మాణాలతో ఖమ్మం జిల్లాను పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా, విద్యాపరంగా, వైద్యపరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల కలలకు రెక్కలిచ్చిన త్రివేణి ప్రొఫెషనల్ డే

-- వివిధ వృత్తులపై అవగాహన కల్పించిన హౌస్ యాక్టివిటీ



ఖమ్మం ప్రతినిధి , అక్టోబరు 3 (భద్రాద్రిన్యూస్): విద్యార్థులకు వివిధ వృత్తులపై అవగాహన కల్పించేందుకు త్రివేణి పాఠశాలలో ప్రొఫెషనల్ డే నిర్వహించారు. విద్యార్థులు డాక్టర్, చెఫ్, శాస్త్రవేత్త, న్యాయవాది, పోలీస్ అధికారి, సైనికుడు, ఉపాధ్యాయుడు తదితర వేషధారణలతో పాల్గొని ఆయా వృత్తుల ప్రాధాన్యతను వివరించారు. డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, చిన్న వయసులోనే వృత్తులపై అవగాహన కల్పించడం భవిష్యత్ లక్ష్యాలకు దోహదపడుతుందని అన్నారు. ప్రిన్సిపాల్ శ్రీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న, ముస్తఫా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పైలట్ స్మిత్ మచ్చర్ కు త్రివేణి ఎన్‌సీసీ కేడెట్ల బిగ్ సెల్యూట్



ఖమ్మం ప్రతినిధి , అక్టోబరు 03 (భద్రాద్రిన్యూస్): సాహసం, సమయస్ఫూర్తితో 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ కు ఖమ్మంలోని త్రివేణి పాఠశాల ఎన్‌సీసీ కేడెట్లు ఘనంగా అభినందనలు తెలిపారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కేడెట్లు ఆయనకు సెల్యూట్ చేసి తమ గౌరవాభిమానాలను చాటుకున్నారు. ?విమానంలో అత్యవసర పరిస్థితి ఏర్పడిన వేళ, కెప్టెన్ స్మిత్ మచ్చర్ తీవ్ర గాయాలైనప్పటికీ చాకచక్యంగా వ్యవహరించి ప్రయాణికులను సురక్షితంగా కాపాడారు. ఆయన చూపిన అసామాన్య ధైర్యసాహసాలు, బాధ్యతాయుత ప్రవర్తన దేశంలోని యువతకు, ముఖ్యంగా ఎన్‌సీసీ కేడెట్లకు ఎంతో స్ఫూర్తిదాయకమని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... "ఆపద సమయంలో భయపడకుండా సమయస్ఫూర్తితో నిర్ణయాలు తీసుకోవడం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. కెప్టెన్ స్మిత్ మచ్చర్ ప్రదర్శించిన వీరత్వం, సమయస్ఫూర్తి సమాజానికి ఎంతో ఆదర్శం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ,ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ కేడెట్లు మరియు విద్యార్థులు పాల్గొని పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ సాహసకృత్యాన్ని ప్రశంసించారు.

మున్నూరు కాపు నగర అధ్యక్షుడు గా రాపర్తి శరత్

– నూతన కమిటీకి స్వాగతం:– శెట్టి



ఖమ్మం ప్రతినిధి , అక్టోబర్ 03 (భద్రాద్రిన్యూస్): ఖమ్మం నగర మున్నూరు కాపు కమిటీ అధ్యక్షులుగా మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, కార్యదర్శిగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగుమతి శాఖ కార్యదర్శి భైరిశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారిగా గంగిశెట్టి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.
ఈ ఎంపిక ప్రక్రియ పెద్దలు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు జిల్లా ట్రస్టు బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య జిల్లా మహిళా అధ్యక్ష కార్యదర్శులు పగడాల మంజుల–తోట సుజలరాణి పెద్దలు తాళ్లూరి హనుమంతరావు , మేకల శ్రీనివాస రావు,పసుపులేటి నాసరయ్య, తాళ్లూరి సోమయ్య , కార్పొరేటర్ లు పాలేపు వెంకట రమణ, చామకూరి వెంకట నారాయణ, గోళ్ళ వెంకట్, మడూరు ప్రసాదు, వెన్న పండు, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, సి హెచ్ విప్లవ కుమార్ తదితరుల సమక్షంలో జరిగింది.. నూతన అధ్యక్ష కార్యదర్శి లు మాట్లాడుతూ తమ మీద ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని విద్యా, వైద్యం ఇతర అవసరాల్లో పేద మున్నూరు కాపులకు అండగా ఉంటామని తెలిపారు. కీర్తి శేసులు మేకల సంగయ్య, మలిశెట్టి వరదయ్య, కనకం సత్యం, రాపర్తి రంగారావుల ఆదర్శాలు, వారి పోరాటాలను గుర్తు ఉంచుకొని వారి అడుగుజాడల్లో నడుస్తామని తెలిపారు..

వైభవంగా వాసవి క్లబ్ జోన్--II సోషల్

- సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఖమ్మం జోన్ క్లబ్బులు
- పసుమర్తి రామమోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 3 (భద్రాద్రిన్యూస్) : వాసవి క్లబ్ జోన్--II ఆధ్వర్యంలో పసుమర్తి రామమోహన్ రావు జోన్ చైర్మన్‌గా నిర్వహించిన జోన్ సోషల్ కార్యక్రమం వైభవంగా జరిగింది. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని రామమందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి వాసవి గోల్డెన్ స్టార్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జోన్ సోషల్ అబ్జర్వర్, వాసవి ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాశెట్టి వరప్రసాద్, కోధుమురి జగన్నాథం, గోళ్ళ రాధాకృష్ణమూర్తి తదితర వాసవి ప్రముఖులు పాల్గొన్నారు. ఖమ్మం జోన్ పరిధిలోని వాసవి క్లబ్ గాంధీచౌక్, వాసవి క్లబ్ వనిత, వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి క్లబ్ ఖమ్మం క్లబ్బులకు చెందిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ పసుమర్తి రామమోహన్ రావు మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవా సంస్థలో సభ్యులుగా ఉండటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఇంటర్నేషనల్ సంస్థ సూచించిన సేవా కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేశామని, రాబోయే రోజుల్లో మరిన్ని విశిష్టమైన సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి కొత్త వెంకటేశ్వర మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 65 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటర్నేషనల్ అధ్యక్షులు వాసవి సిద్ధా సూర్య ప్రకాశరావు ఆదేశాల మేరకు ఈ ఏడాది లక్ష మంది సభ్యుల లక్ష్యాన్ని చేరుకునే దిశగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది సుమారు 65 సేవా కార్యక్రమాలను చేపట్టి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

పసుమర్తి జగన్నాథం సేవా పురస్కారాలు

క్లబ్బులు నిర్వహించిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా జోన్ చైర్మన్ పసుమర్తి రామమోహన్ రావు తన తండ్రి పసుమర్తి జగన్నాథం జ్ఞాపకార్థం 'పసుమర్తి జగన్నాథం సేవా పురస్కారాలు' అందజేశారు. ఆయా క్లబ్బుల సభ్యులకు పురస్కారాలను అందించి అభినందించారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా జోన్ సోషల్ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో సభ్యులు హాజరై విజయవంతం చేయడం ప్రత్యేకతగా నిలిచిందని జోన్ చైర్మన్ తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఖమ్మం సీనియర్ సభ్యులు గుంటుపల్లి దివాకర్, బచ్చు మురళీకృష్ణ, తోటి జోన్ చైర్మన్లు కొదుమూరి మోహన్ రావు, మోహన్ దాసు, రీజన్ చైర్మన్ దాస శ్రీనివాసరావు, రీజన్ సెక్రటరీ బూర్లే పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



వాసవి క్లబ్ ఖమ్మం: పసుమర్తి శ్రీనివాసరావు, వెచ్చా కృష్ణమోహన్, బూర్గుల యశ్వంత్ రాజీవ్.
వాసవి క్లబ్ గాంధీచౌక్: బోనగిరి సురేఖ, వేముల లత, ధన్నారపు భవాని.
వాసవి వనితా క్లబ్ ఖమ్మం: జవ్వాజీ సుకన్య, దొడ్డ రాధిక, కొంకిమళ్ల రాజేశ్వరి.
వాసవి క్లబ్ గ్రేటర్ ఖమ్మం: ఆచంటి కోటేశ్వరరావు, భాను ప్రకాష్, అవినాష్.
క్లబ్ సభ్యులు వాసవి, వీణ, లక్ష్మి, ఉమారాణి, శ్రీదేవి, రోజా, స్వాతి, శ్రీమణి, సౌమ్య, బుర్లే లక్ష్మీనారాయణ, కొంకిమళ్ల విశ్వేశ్వరరావు, బోనగిరి రమేష్, కుమ్మరికుంట్ల శ్రీనివాసరావు, శిరామ్ సాయి వెంకట్, వుప్పు వరుణ్, కర్లపాటి సాయి వివేక్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాలనలో సమన్వయ లోపం

- ఆర్థిక విషయంలో మంత్రులకు లేని స్వేచ్ఛ
- ముఖ్యమంత్రి రేవంత్ తీరు బాగున్నా ఎంపికలో పొరపాట్లు
- చట్టం అవినీతి పరులకు చుట్టమవుతుంది.
- ఉద్యమాలకు యువతరమే పునాది
- ఓటు తొలగింపు నేరమే
- మీట్ ద ప్రెస్లో కూనంనేని

ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 3 (భద్రాద్రిన్యూస్): రాష్ట్ర ప్రభుత్వ పాలనలో సమన్వయం లోపించిందని అది ప్రజల్లో వ్యతిరేకతను పెంచుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు బాగున్నా అనేక అంశాలకు సంబంధించి ప్రాధాన్యత ఎంపికలో పొరపాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్య మూలాలు దెబ్బతింటున్నాయని పునాదిగా నిలిచిన ఓటు హక్కును తొలగించడం నేరమేనని ఆయన స్పష్టం చేశారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో శనివారం మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని కూనంనేనితో ఖమ్మంలో నిర్వహించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ సమన్వయ కర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో కూనంనేని మాట్లాడుతూ యువతరం ప్రజా ఉద్యమాలకు పునాదిగా నిలిచిందని నాటి స్వాతంత్రోద్యమం, సాయుధ తెలంగాణ పోరాటం, తెలంగాణ సాధనోద్యమం, పేదల పక్షాన కమ్యూనిస్టు పార్టీ సాగించిన అనేక పోరాటాల్లో యువతరమే ముందు నిలిచిందన్నారు. ఇప్పుడు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జన్కీ ఉద్యమించడంతో దిమాగి నక్సల్స్ పేరుతో అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సర్ పేరుతో ఓట్ల తొలగింపు నేరమని ప్రజాస్వామ్యానికి ఓటే మూలస్తంభమని దానిని తొలగించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడవడమేనన్నారు. 60 కోట్ల భోపోర్స్ కుంభకోణం కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతే లక్షల కోట్ల కుంభకోణాలు చోటు చేసుకున్న బిజెపి ప్రభుత్వాన్ని ఏవిధంగా శిక్షించాలని ఆయన ప్రశ్నించారు. జ్ఞానేష్కుమార్ దిగిపోవాల్సిందేనని లేని పక్షంలో ఉద్యమం మరింత ఉధృతం అవుతుందన్నారు. ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని కొద్ది మంది చేతుల్లో సంపద పొగుపడుతుందని ఆయన తెలిపారు. జర్నలిస్టులు అడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉన్న సొమ్మును సరైన రీతిలో ఈ ప్రభుత్వానికి ఖర్చు చేయడం చేతకావడం లేదన్నారు. ఆర్థిక వ్యవహారాలు కేంద్రీకృతమవుతున్నాయని వివిధ శాఖల్లో ఖర్చు పెట్టే అవకాశం లేకుండా పోయిందని మంత్రులు స్వేచ్ఛగా పాలన చేసే పరిస్థితి లేదన్నారు. దీనితో కొత్త పంచాయతీలు పుట్టుకొస్తున్నాయన్నారు. కొన్ని హామీలు నెరవేర్చిన అది చెప్పుకునే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదని సాంబశివరావు తెలిపారు. బొగ్గు దొంగతనం అన్న ప్రచారంలోనూ కాంగ్రెస్ నిజాలను ప్రజలకు వివరించలేకపోయిందన్నారు. ధరణి వల్లనే బిఆర్ఎస్ ఓడిపోయిందని ఇప్పుడు కాంగ్రెస్ కూడా సరైన రీతిలో వ్యవహరించకపోతే ముప్పు తప్పదన్నారు. ఏ ప్రభుత్వమైనా నిషేధిత జాబితాను కొనసాగిస్తారని కానీ చిన్న చిన్న పొరపాట్లు పెద్ద ఇబ్బందులను తెచ్చిపెడుతున్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనుభవదారు కాలాన్ని రద్దు చేయడం మళ్లీ భూ యజమానులకు ఊతమిచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎందుకో సమర్థవంతంగా నడపలేకపోతుందన్న భావన వ్యక్తమవుతుందన్నారు. మిత్రపక్షంగా ఉన్న తమకు తెలపకుండానే మా అనుబంధ సంఘాన్ని ఆర్టీసి ఎన్నికల్లో ఓడించేందుకు ప్రయత్నం చేయడం ఓ మంత్రి కమ్యూనిస్టు సంఘాలను ఉద్దేశించి మాట్లాడటం ఇబ్బందికరమన్నారు. కమ్యూనిస్టు యూనియన్లను



గెలవనివ్వవద్దన్న ఆయన తీరు సరి కాదని సాంబశివరావు తెలిపారు. ఎంఎల్సి ఎన్నికల్లో పోటీ చేయాలా ఎవరికి మద్దుతు ఇవ్వాలా అన్న దానిపై ఇంకా నిర్ణయించలేదన్నారు. కొత్తగూడెం నియోజక వర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జోక్యంపై జర్నలిస్టులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ అన్ని నియోజక వర్గాల మాదిరి కొత్తగూడెంలో కూడా పర్యటిస్తే తప్పులేదు కానీ తరచూ పర్యటనలు చేయడం శత్రుపక్ష శాసన సభ్యుని పట్ల వ్యవహరించడం సరికాదన్నారు. అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్నారు. మిత్రపక్ష శాసనసభ్యుడు ఉన్న చోట అంతగా పట్టించుకోవాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. కమ్యూనిస్టుల నైతిక మద్దతు కాంగ్రెస్ గెలుపులో కీలక భూమిక పోషించిందన్నారు. ఆర్టిసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కమ్యూనిస్టులు విడివిడిగా పోటీ చేయడాన్ని ప్రస్తావిస్తూ కలిసిపోతే తప్ప రెండు పార్టీలు విడివిడిగా ఉన్నప్పుడు ఇటువంటి పరిస్థితులు ఎదుర్కొనక తప్పదన్నారు. ప్రజా ఉపయోగకర కార్యక్రమాలు చేపట్టినప్పుడు మిత్రపక్షంగా సమర్థిస్తామని ప్రజలకు నష్టం జరిగే కార్యక్రమాలకు సంబంధించి ప్రశ్నించక తప్పదని ఆయన తెలిపారు. ప్రశ్నించే వారి పట్ల గత ప్రభుత్వం మాదిరే వ్యవహరిస్తూ ముందస్తు అరెస్టులు, ఆందోళనలు అణిచివేతలు చేస్తే గత ఫలితమే పునరావృతమవుతుందన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సేవా స్ఫూర్తితో... వాసవి జోన్--II సోషల్ వైభవం!

- పసుమర్తి రామమోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జోన్ సోషల్ కార్యక్రమం
- సేవా కార్యక్రమాల్లో విశిష్టత చాటిన క్లబ్బులకు 'పసుమర్తి జగన్నాథం సేవా పురస్కారాలు' ప్రదానం

ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 2 (భద్రాద్రిన్యూస్):-వాసవి క్లబ్ జోన్--II ఆధ్వర్యంలో పసుమర్తి రామమోహన్ రావు నిర్వహించిన జోన్ సోషల్ కార్యక్రమం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని రామమందిరంలో ఘనంగా జరిగింది. వాసవి గోల్డెన్ స్టార్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వర ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జోన్ సోషల్ అబ్జర్వర్, వాసవి ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాశెట్టి వరప్రసాద్, కోధుమురి జగన్నాథం, గోళ్ళ రాధాకృష్ణమూర్తి తదితర వాసవి ప్రముఖులు పాల్గొన్నారు. ఖమ్మం జోన్ పరిధిలోని వాసవి క్లబ్ గాంధీచౌక్, వాసవి క్లబ్ వనిత, వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి క్లబ్ ఖమ్మం క్లబ్బుల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ పసుమర్తి రామమోహన్ రావు మాట్లాడుతూ వాసవి క్లబ్ వంటి సేవా సంస్థలో సభ్యులుగా ఉండటం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఇంటర్నేషనల్ సంస్థ నిర్దేశించిన సేవా కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేశామని, భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి కొత్త వెంకటేశ్వర మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 65 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటర్నేషనల్ అధ్యక్షులు వాసవి సిద్ధా సూర్య ప్రకాశరావు ఆదేశాల మేరకు ఈ ఏడాది లక్ష మంది సభ్యుల లక్ష్యాన్ని చేరుకునే దిశగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా ఈ ఏడాది సుమారు 65 సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

సేవకు గుర్తింపుగా పురస్కారాలు

వాసవి క్లబ్బులు చేపట్టిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా జోన్ చైర్మన్ పసుమర్తి రామమోహన్ రావు తన తండ్రి పసుమర్తి జగన్నాథం జ్ఞాపకార్థం 'పసుమర్తి జగన్నాథం సేవా పురస్కారాలు' అందజేశారు. అన్ని క్లబ్బుల సభ్యులకు పురస్కారాలు అందించి అభినందించారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా జోన్ సోషల్ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో సభ్యులు హాజరై విజయవంతం చేయడం విశేషమని పసుమర్తి రామమోహన్ రావు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం క్లబ్ సీనియర్ సభ్యులు గుంటుపల్లి దివాకర్, బచ్చు మురళీకృష్ణ, తోటి జోన్ చైర్మన్లు



కొదుమూరి మోహన్ రావు, మోహన్ దాసు, రీజన్ చైర్మన్ దాస శ్రీనివాసరావు, రీజన్ సెక్రటరీ బూర్లే పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.
వాసవి క్లబ్ ఖమ్మం: పసుమర్తి శ్రీనివాసరావు, వెచ్చా కృష్ణమోహన్, బూర్గుల యశ్వంత్ రాజీవ్.
వాసవి క్లబ్ గాంధీచౌక్: బోనగిరి సురేఖ, వేముల లత, ధన్నారపు భవాని.
వాసవి వనితా క్లబ్ ఖమ్మం: జవ్వాజీ సుకన్య, దొడ్డ రాధిక, కొంకిమళ్ల రాజేశ్వరి.
వాసవి క్లబ్ గ్రేటర్ ఖమ్మం: ఆచంటి కోటేశ్వరరావు, భాను ప్రకాష్, అవినాష్.
క్లబ్ సభ్యులు వాసవి, వీణ, లక్ష్మి, ఉమారాణి, శ్రీదేవి, రోజా, స్వాతి, శ్రీమణి, సౌమ్య, బుర్లే లక్ష్మీనారాయణ, కొంకిమళ్ల విశ్వేశ్వరరావు, బోనగిరి రమేష్, కుమ్మరికుంట్ల శ్రీనివాసరావు, శిరామ్ సాయి వెంకట్, వుప్పు వరుణ్, కర్లపాటి సాయి వివేక్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

KTPS-VII స్టేజ్ అకౌంట్స్ విభాగంలో అక్రమాలపై విచారణ జరపాలి: ది నేషనల్ అంబేద్కర్ సేన డిమాండ్

పాల్వంచ, అక్టోబర్ 03(భద్రాద్రి న్యూస్):
పాల్వంచలోని **KTPS--VII** స్టేజ్ అకౌంట్స్ విభాగంలో పోస్టులు, ప్రమోషన్లు, వాహన సౌకర్యాలు మరియు బదిలీలకు సంబంధించి పత్రికల్లో వరుస కథనాలు వస్తున్నప్పటికీ ఉన్నతాధికారులు స్పందించకపోవడంపై 'ది నేషనల్ అంబేద్కర్ సేన' తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాలూక రాజేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఖూూ ఉన్నతాధికారులు మరియు ు++జుచీజూ జవీణ ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి రికార్డుల ఆధారంగా స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

?ప్రధాన అంశాలు ఉ డిమాండ్లు:
?పోస్టుల సంఖ్యపై అనుమానాలు: ఝఅష్అశీఅవఎ ర్తీవఅస్ట్రష్ట్ర కంటే అదనంగా సిబ్బంది పనిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, 5 **AAO** పోస్టులకు ఏడుగురు పనిచేస్తున్న సమాచారంపై ప్రమోషన్, పోస్టింగ్ ఉత్తర్వులను బహిర్గతం చేయాలన్నారు. వాహన సౌకర్యం – ఇన్‌చార్జ్ బాధ్యతలు: **SAO--I** కి కేటాయించిన కారు సౌకర్యం ఏ ఉత్తర్వుల ప్రకారం ఇచ్చారో వెల్లడించాలని, దీనికి సంబంధించిన లాగ్‌బుక్, వినియోగ ఖర్చులను విచారించాలని కోరారు. రియల్ ఎస్టేట్, బినామీ కాంట్రాక్టులు: **TGGENCO** లోని కొందరు ఉద్యోగులు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, బినామీ కాంట్రాక్టులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని, అధికారులు తమ బంధువుల పేర్లతో కాంట్రాక్టులు నడుపుతున్నారా లేదా అనేది కాంట్రాక్ట్ రికార్డులను పరిశీలించి తేల్చాలని అన్నారు. బదిలీలు & దీర్ఘకాలిక పోస్టింగులు: **KTPS-V, VI**, భద్రాద్రి, **YTPS** లలో అకౌంట్స్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ, ఒకే చోట దీర్ఘకాలంగా పనిచేస్తున్న అధికారులను ఎందుకు సమీక్షించడం లేదని ప్రశ్నించారు. వివక్ష, మతపరమైన ఒత్తిడి ఆరోపణలు: ఉద్యోగుల పోస్టింగులు, ప్రమోషన్లలో కుల వివక్ష ఉందనే ఆరోపణలపై విచారణ జరపాలని, అలాగే సిబ్బందిపై మతపరమైన





ఒత్తిళ్లు లేదా మత మార్పిడి ప్రోత్సాహకాలు ఉన్నాయనే విషయాలపై నిష్పక్షపాత విచారణ జరపాలన్నారు. ఎవరినీ ఆధారాలు లేకుండా దోషిగా చూపడం తమ ఉద్దేశం కాదని, పారదర్శక పరిపాలన మరియు సమాన న్యాయం కోసమే స్పష్టత అడుగుతున్నామని రాజేష్ పేర్కొన్నారు. అధికారులు తక్షణమే అధికారిక వివరణ ఇవ్వకపోతే చట్టబద్ధమైన ఆధారాలతో ప్రజా అవగాహన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

గుట్ట బడి పాఠశాలకు ఫ్యాన్లు వితరణ



ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 3 (భద్రాద్రిన్యూస్): ప్రభుత్వ పాఠశాలలకు సహాయ సహకారాలు అందించడంలో లయన్స్ క్లబ్ వారు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని లయన్స్ సేవలను అందరూ గుర్తించాలని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. స్థానిక గుట్ట బడి పాఠశాల యందు పాఠశాల ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్ర రావు అభ్యర్థన మేరకు పాఠశాల అవసరాలు తీర్చేందుకు స్పందించిన లయన్స్ సీనియర్ మెంబర్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ గజ్జల కృష్ణమూర్తి తన యొక్క పుట్టినరోజును పురస్కరించుకొని పాఠశాల యొక్క అవసరాన్ని తీర్చే విధంగా ఫ్యాన్లు వితరణ చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడినారు. వైరా మున్సిపాలిటీ తొలి వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ గజ్జల కుటుంబీకులు ఎన్నో సంవత్సరాల నుంచి లయనిజంలో ఉంటూ ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ తమ యొక్క సేవలను వివిధ రూపాల్లో అందరికీ అందజేస్తున్నారని వారు తెలిపినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస చారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు కొల్ల రాంబాబు, ఉండ్రు శ్యాంబాబు, లగడపాటి ప్రభాకర్ ,వనమా విశ్వేశ్వరరావు , నూకల శ్రీనివాసరావు, ప్రసాదు, గజ్జల నరసింహా రావు, శ్రీను చింతోజు నాగేశ్వరరావు చింతలపూడి వెంకటేశ్వరరావు మిట్టపల్లి సత్యంబాబు,కిరణ్ పాఠశాల ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు గరిడేపల్లి వాసు, శైలజ, కల్వలక్ష్మి, మొగలాబి ,వాణిశ్రీ, దీప , తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.



పూల పరిమళంలో... బతుకమ్మ సందడి!

- శ్రీ కృష్ణప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన

ఖమ్మం ప్రతినిధి , అక్టోబర్ 3(భద్రాద్రిన్యూస్):- శ్రీ కృష్ణప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్‌పర్సన్ నిష్టా శర్మ ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, ఉపాధ్యాయులతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని ఉపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ఆటలు, పాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాగిన విద్యార్థుల ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఫోటో క్యాప్షన్: శ్రీ కృష్ణప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు.



కొత్తలింగాలలో తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు రాంరెడ్డి గోపాల్ రెడ్డి సుడిగాలి పర్యటన

- గ్రామ సర్పంచ్ ఇట్ట శ్రీను
- మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి
- బాధితులకు అండగా ఉంటామని భరోసా

కామేపల్లి,అక్టోబర్ 3(భద్రాద్రి న్యూస్): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా అనుక్షణం అందుబాటులో ఉండి. అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలోని కొత్త లింగాల గ్రామంలో సర్పంచ్ ఇట్ట శ్రీను ఆధ్వర్యంలో ఆయన విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.పార్టీ శ్రేణులకు ఎటువంటి కష్టం వచ్చినా వెనకడుగు వేయకుండా ముందుండి కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇట్ట శ్రీనుతో పాటు మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, కామేపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ వేణు,మండల నాయకులు దేవండ్ల రామకృష్ణ,మేక అశోక్,ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



అంగన్వాడీ సెంటర్ లో పరిసరాల పరిశుభ్రత

- గ్రామ సర్పంచ్ ఆరెశీ అచ్చమ్మ

కామేపల్లి,అక్టోబర్ 3 (భద్రాద్రి న్యూస్): భవిష్యత్ లో భావితరాల పౌరులైన చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలని అంగన్వాడి టీచర్ ఆయలకు సూచించారు. మండలంలోని కెప్టెన్ బంజారా గ్రామంలో శనివారం ముమ్మర పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు.స్థానిక అంగన్వాడీ కేంద్రం ప్రాంగణంలో గత కొంతకాలంగా పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఎత్తివేయించడంతో పాటు పరిసరాల్లో విపరీతంగా పెరిగిన పిచ్చిమొక్కలు, కలుపు మొక్కలను తొలగించి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. గ్రామ సర్పంచ్ ఆరెం అచ్చమ్మ దగ్గరుండి ఈ పారిశుధ్య పనుల కార్యక్రమాలను పర్యవేక్షించారు. అనంతరం ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు అనారోగ్య బారిన పడకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని, అందుకే ప్రాధాన్యత క్రమంలో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు.కేవలం ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా గ్రామ ప్రజలంతా భాగస్వాములై తమ ఇళ్ల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ, పంచాయతీ సిబ్బంది గ్రామస్థులు చురుగ్గా పాల్గొని పారిశుధ్య పనుల్లో భాగస్వాములయ్యారు అని వారు తెలిపారు



కనకదుర్గ బార్ వద్ద జర్నలిస్టుపై హత్యాయత్నం కేసులో కుట్ర కోణం వెలుగులోకి

- అప్పు ఎగ్గొట్టేందుకు హత్యాయత్నం.

- ప్రాణ స్నేహితుడిని హతమార్చేందుకు
- 5 లక్షలు డీల్ 2 లక్షలు అడ్వాన్స్..
- కేసు చేదించిన ఎస్ ఐ నాగరాజు, సాయి కషోర్ అభినందించిన డి.ఎస్.పి..

పాల్వంచ, అక్టోబర్03 (భద్రాద్రి న్యూస్):

?పాల్వంచ పట్టణంలో సెప్టెంబర్ 7న జర్నలిస్ట్ మనుపూరి ప్రభాకర్‌పై జరిగిన దాడి వెనుక ఉన్న సుపారీ హత్య కుట్రను పాల్వంచ టౌన్ పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి ఐదుగురు నిందితులపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు వేగవంతం చేసినట్లు పోలీసులు తెలిపారు. శనివారం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 07న రాత్రి సుమారు 08:30 గంటల సమయంలో పాల్వంచలోని కనకదుర్గ బార్ నుండి బయటకు వస్తున్న ఎన్ హెచ్ 9 ఎలక్ట్రానిక్ మీడియా ఛైర్మన్, జర్నలిస్ట్ ప్రభాకర్ (54) పై ముగ్గురు వ్యక్తులు సోడా బాటిల్‌తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని. బాధితుడి ఫిర్యాదు మేరకు పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లో **FIR No**. 345/2026 ద్వారా సెక్షన్లు 296(ఎ), 118(1), 351(2) **r/w** 3(5) దీమీ కింద నమోదు చేసినట్లు అన్నారు.

ఆర్థిక లావాదేవీలే దాడికి కారణం అని పోలీసుల దర్యాప్తులో భాగంగా కాల్ డేటా రికార్డులు (**CDR**), సీసీటీవీ ఫుటేజ్ మరియు ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించారని ఈ దాడి వెనుక పెద్ద కుట్ర ఉన్నట్లు విచారణలో తేలిందని.

?పాల నాగేశ్వరరావు అనే వ్యక్తి ప్రభాకర్ వద్ద గతంలో ?40,00,000/- (40 లక్షల రూపాయలు) అప్పుగా తీసుకున్నాడు. తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించాలని ప్రభాకర్ ఒత్తిడి చేయడంతో, ఆయనను ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని నాగేశ్వరరావు పథకం పన్నాడని. ఈ క్రమంలో కొత్తగూడెం పెట్రోల్ బంక్ పంప్ ఆపరేటర్ దాసరి రాజును సంప్రదించగా, రాజు కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ ఉన్న అరవ వినయ్ కుమార్‌ను పరిచయం చేశాడు. ?ప్రభాకర్‌ను హతమార్చేందుకు ?5 లక్షల రూపాయలకు సుపారీ ఒప్పందం కుదుర్చుకుని, ముందస్తు ఖర్చుల నిమిత్తం ?2 లక్షల రూపాయలను అడ్వాన్స్‌గా చెల్లించారు.

? పథకం ప్రకారం దాడి చేయడానికి సిద్ధమై సంఘటన జరిగిన రోజు మధ్యాహ్నం నాగేశ్వరరావు, ప్రభాకర్ ఇద్దరూ కలిసి బార్‌లో మద్యం సేవించారు. సాయంత్రం బయటకు వచ్చిన తర్వాత నాగేశ్వరరావు ఫోన్ చేసి ప్రభాకర్ ఎక్కడున్నాడో ఆరా తీసి, అతడి కదలికల సమాచారాన్ని దాసరి రాజు ద్వారా వినయ్ కుమార్‌కు అందించాడు. సమాచారం అందుకున్న వినయ్ కుమార్ తన అనుచరులతో కలిసి బార్ వద్ద కాపుకాసి ప్రభాకర్‌పై దాడికి పాల్పడినట్లు తెలిపారు.

నిందితుల వివరాలు:

అరవ వినయ్ కుమార్ (**S/o** గోవింద, మధురబస్తి, కొత్తగూడెం) - (ఏ-1, రిమాండ్ తేది: 10.09.2026)

?ఎలగడ శివ కృష్ణ (**S/o** రాములు (లేట్), మధురబస్తి, కొత్తగూడెం)



?దాకూరి గణేష్ ఏ ఘని (**S/o** రామస్వామి (లేట్), సన్యాసి బస్తి, కొత్తగూడెం)

?దాసరి రాజు (**S/o** ఓదేలు, రామాటాకీస్ ఏరియా, కొత్తగూడెం)

?పాల నాగేశ్వరరావు (**S/o** బక్కయ్య, గాజులరామారం బస్తి, కొత్తగూడెం)

?ప్రస్తుతం ఈ కేసులో ఆర్థిక లావాదేవీలు మరియు సాంకేతిక ఆధారాలపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, పట్టుబడిన నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచి జుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.ఈ కేసులో ప్రధానంగా టౌన్ ఎస్ హెచ్ ఓ టి నాగరాజు ఎస్సై సాయి కిషోర్ హెడ్ కానిస్టేబుల్ వెంకటరెడ్డి కానిస్టేబుల్ లక్ష్మణ్ కేసు కోసం నిరంతరం కృషి చేసినందుకు డిఎస్పి గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో సిఐ సతీష్ ఎస్ ఐ లు టి నాగరాజు, సాయి కషోర్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి ,అబ్బురం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అండతోనే సెల్ టవర్ అడ్డగోలు నిర్వహణ

- షార్ట్ సర్క్యూట్ తో మద్దులపల్లి సెల్ టవర్ కంట్రోల్ రూమ్ దగ్ధంపై
- ఉవ్వెత్తున ఎగిసిపడిన ప్రజాగ్రహం!

కామేపల్లి,అక్టోబర్ 3 (భద్రాద్రి న్యూస్):

జనవాసాల మధ్య యథేచ్ఛగా వెలసిన ఆ మృత్యుకూపంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి! అధికారుల అపరిమిత నిర్లక్ష్యం, ఆ టవర్ నిర్వాహకుల బరితెగింపు తోడై మద్దులపల్లి గ్రామంలో శనివారం తీవ్ర భయాందోళనలు సృష్టించాయి. నిబంధనలు తూచ్ మంటూ,కనీస భద్రతా ప్రమాణాలు విస్మరించి ఏర్పాటు చేసిన ఆ సెల్ టవర్‌కు అమర్చిన కాలం చెల్లిన (ఎక్స్‌పైరీ అయిన) పాత జనరేటర్ వల్ల శనివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. హఠాత్తుగా సంభవించిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సెల్ టవర్‌తో పాటు జనరేటర్ పెద్ద ఎత్తున అగ్నికీలలకు ఎరై పూర్తిగా దగ్ధమైంది. గ్రామ ప్రజలు

ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగెత్తిన ప్రజలు:

ప్రమాదం తీవ్రతకు దట్టమైన నల్లటి పొగలు ఆకాశాన్ని తాకడంతో పాటు మంటలు వేగంగా వ్యాపించాయి. జనసంచారం, నివాస గృహాలు దట్టంగా ఉన్న ప్రాంతంలో ఈ అగ్నికీలలు ఎగసిపడటంతో చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు, చిన్నారులు, వృద్ధులు ఇంట్లో నుంచి బయటకు వచ్చి ప్రాణభయంతో కేకలు వేస్తూ వీధుల్లోకి పరుగులు తీశారు. గ్రామం అంతా ఒక్కసారిగా ఊపిరి ఆడక విలవిలలాడింది. స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో, ఫైర్ సిబ్బంది హుటాహుటిన రెస్క్యూ వాహనంతో ఘటనా స్థలానికి చేరుకుని గంటల తరబడి శ్రమించి మంటలను ఆర్పివేశారు. ఫైర్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పక్కనే ఉన్న ఇళ్లకు మంటలు వ్యాపించకుండా పెను ప్రమాదం తప్పిందని, లేకపోతే భారీ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించి ఉండేదని స్థానికులు నిట్టూర్చారు.

అధికారుల నిర్లక్ష్య వైఖరిపై విమర్శల జోరు:

ఈ ఘోర ప్రమాదానికి కేవలం టవర్ నిర్వాహకాలే కాకుండా,వారి అక్రమాలకు కొమ్ముకాస్తున్న శాఖల అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని స్థానికులు మండిపడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ వైఖరి: గ్రామంలో నివాస ప్రాంతాల మధ్య ప్రమాదకరంగా టవర్ నడుస్తున్నా, అనుమతుల గడువు తీరిపోయినా పంచాయతీ అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకపోవడంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం: వాణిజ్య అవసరాల కోసం వినియోగించే విద్యుత్ కనెక్షన్లు, పాతబడిపోయిన ప్రమాదకర జనరేటర్లపై క్రమంత తప్పకుండా సేఫ్టీ ఆడిట్ నిర్వహించడంలో విద్యుత్ శాఖ అధికారులు ఘోరంగా విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి టెలికాం నావిగేషన్ విభాగం తీరు: నిబంధనలకు విరుద్ధంగా,భద్రతా ప్రమాణాలు పాటించకుండా నడుపుతున్న టవర్లపై ఫిర్యాదులు చేసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని బాధితులు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు.





బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్:

కాలపరిమితి ముగిసిన పాత జనరేటర్లను తీసివేయకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న టవర్ నిర్వాహకాలపై, వారికి సహకరిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే సమగ్ర విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మద్దులపల్లి గ్రామ ప్రజానీకం డిమాండ్ చేస్తోంది. తక్షణమే ఆ ప్రమాదకర సెల్ టవర్‌తో పాటు జనరేటర్‌ను గ్రామం నుంచి పూర్తిగా తొలగించాలని, లేనిపక్షంలో మండల కేంద్రం వద్ద పెద్ద ఎత్తున రాస్తారోకో, ధర్నా చేపడతామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కఠిన చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి. అని గ్రామ ప్రజలు సమయపాలన పాటిస్తూ ఉన్నారని సమస్యలు ఏ విధంగా పరిష్కార మార్గం చూపుతారో ఒక కొస మెరుపు.

క్రీడా బరిలో తగ్గేదేలే..
ఉంజుపల్లి విద్యార్థుల జోరు!

- జోనల్ పోటీల్లో అదరగొట్టిన ఆశ్రమ పాఠశాల క్రీడాకారులు.. కబడ్డీ, కోకోలో సత్తా.. అథ్లెటిక్స్‌లో చందుబాబు దూకుడు.. జిల్లా స్థాయికి ఎంపిక

చర్ల, అక్టోబర్ 3 (భద్రాద్రి న్యూస్): క్రీడా బరిలో ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. భద్రాచలం జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్ విభాగాల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ముఖ్యంగా అథ్లెటిక్స్‌లో పోడియం చందుబాబు అద్భుత ప్రదర్శనతో రెండు విభాగాల్లోనూ సత్తా చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.

కబడ్డీలో లోకేష్ దూకుడు

అండర్--17 బాలుర కబడ్డీ విభాగంలో పదో తరగతి విద్యార్థి మల్లం లోకేష్ ఉత్సాహంగా పాల్గొని తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. పోటీల్లో ప్రత్యర్థులకు దీటుగా నిలుస్తూ జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచాడు.

కోకోలోనూ తగ్గేదేలే!

అండర్--17 బాలుర కోకో విభాగంలో పదో తరగతి విద్యార్థి మడకం లక్ష్మయ్య, ఎనిమిదో తరగతి విద్యార్థులు కుంజం ఉంగయ్య, నూప రమేష్ చురుకుగా పాల్గొని ప్రతిభ చాటారు. క్రీడలపై ఆసక్తి, పట్టుదలతో సాధన చేస్తే గిరిజన విద్యార్థులు సైతం ఉన్నత స్థాయిలో రాణించగలరని వీరి ప్రదర్శన నిరూపించింది.

పరుగులో చందుబాబు.. దూసుకెళ్లిన విజయం!

అండర్--14 అథ్లెటిక్స్ విభాగంలో పోడియం చందుబాబు అదరగొట్టాడు. 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి సత్తా చాటాడు. రెండు విభాగాల్లోనూ మెరుగైన ప్రతిభ కనబరచడంతో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. చందుబాబు విజయంతో పాఠశాలలో ఉత్సాహం నెలకొంది. గిరిజన ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభకు సరైన శిక్షణ, ప్రోత్సాహం లభిస్తే వారు ఉన్నత స్థాయిలో రాణించగలరనడానికి అతడి విజయం నిదర్శనంగా నిలిచింది.

విజయాల వెనుక ఉపాధ్యాయుల ప్రోత్సాహం

విద్యార్థుల క్రీడా ప్రతిభకు పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రోత్సాహం కీలకంగా నిలిచింది. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులను నిరంతరం సాధన చేయించడం, పోటీలకు సిద్ధం చేయడం వల్లే జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచారని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న ప్రధానోపాధ్యాయులు పి. లక్ష్మీపతిరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్. బాబురావుతో పాటు ఉపాధ్యాయులను పలువురు అభినందించారు. విద్యార్థుల విజయానికి అండగా నిలుస్తున్న పాఠశాల సిబ్బంది కృషిని ప్రశంసించారు.

జిల్లా బరిలో చందుబాబు.. లక్ష్యం విజయమే!

జోనల్ స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు ఇదే ఉత్సాహంతో మరింత కఠినంగా సాధన చేసి ఉన్నత స్థాయి పోటీల్లో రాణించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ముఖ్యంగా జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన చందుబాబు మరింత పట్టుదలతో సాధన చేసి ఉత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు. ఒక విజయం.. మరో లక్ష్యానికి తొలి అడుగు! గిరిజన విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి సరైన ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో మరెందరో క్రీడాకారులు వెలుగులోకి వస్తారని, విద్యతో పాటు క్రీడల్లోనూ ఉంజుపల్లి విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల సిబ్బంది ఆకాంక్షించారు.



చలో హైదరాబాద్‌కు తరలిరావాలి

తుడుం దెబ్బ రాష్ట్ర నాయకుడు ఊకె రవికుమార్ పిలుపు



గుండాల, అక్టోబర్ 03 (భద్రాద్రి న్యూస్) : జల్--జంగల్--జమీన్ హక్కుల సాధన, ఆదివాసీల హక్కులు, భూములు, అటవీ వనరుల పరిరక్షణ కోసం అక్టోబర్ 14న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో నిర్వహించనున్న ఆదివాసీల మహా ధర్నాను జయప్రదం చేయాలని తుడుం దెబ్బ సీనియర్ రాష్ట్ర నాయకులు ఊకె రవికుమార్ పిలుపునిచ్చారు.కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీ హక్కుల సాధన కోసం ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. షెడ్యూల్ ప్రాంతాల రక్షణకు చర్యలు తీసుకోవడంతో పాటు 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, అర్హులైన ఆదివాసీలకు అటవీ హక్కుల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఆదివాసీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) ప్రకారం గిరిజన భూములు, అటవీ వనరులకు రక్షణ కల్పించాలని, 29 శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఆదివాసీ యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. అలాగే జీవో నంబర్ 3పై చట్టబద్ధమైన పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు.మహా ధర్నాకు ఆదివాసీ యువత, ఉద్యోగులు, మహిళలు, ప్రతి కుటుంబం నుంచి ఒకరు చొప్పున పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఊకె రవికుమార్ కోరారు.

లావుడియా హస్లీ సేవలు మరువలేనివి
కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

- వారి కుటుంబ సభ్యులతో కలిసి హాసిలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి



కామేపల్లి,అక్టోబర్ 3 (భద్రాద్రి న్యూస్): మండల పరిధిలోని గోవింద్రాల గ్రామానికి చెందిన గిరిజన మహిళ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు లావుడియా హస్లీ అకాల మరణం చెందడంతో, శనివారం వారి కుమారులు లావుడియా బద్రు లావుడియా దేవ్ సింగ్ స్వగృహం గోవింద్రాల లో నిర్వహించిన వారి దశదిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాంరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా సెక్రెటరీ గింజల నర్సిరెడ్డి,జిల్లా నాయకులు మద్దినేని రమేష్, మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథ రెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బహుసింగ్, లావుడియా వినోద్ కొత్తలింగాల సర్పంచ్ ఇట్టా శ్రీను, కామేపల్లి గ్రామ అధ్యక్షుడు భూక్య సీతారాములు మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ తో పాటు గోవింద్రాల, కామేపల్లి, కొత్తలింగాల గ్రామ కమిటీల నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జనరేటర్ స్కీమ్ త్వరగా అమలు చేయాలి

- తురకకాశ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బికారి



కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 03 (భద్రాద్రి న్యూస్) : తురకకాశ కార్మికుల కోసం జనరేటర్ స్కీమ్‌ను అమలు చేయాలని ఆ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బికారి సంఘ నాయకులతో కలిసి శనివారం కలెక్టర్ కార్యాలయంలో బీఎండబ్ల్యూవో విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. జనరేటర్ స్కీంకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న చంద్రుగొండ, అశ్వారావుపేట, బూర్గంపహాడ్, అశ్వాపురం నాలుగు మండలాలకు చెందిన అర్హులైన తురకకాశ కార్మికులకు త్వరితగతిన జనరేటర్లను పంపిణీ చేయాలని కోరారు. అర్హులైన లబ్దిదారులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తురకకాశ సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు కోసం నమోదు చేసుకోండి

- కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉచిత ఓటర్ నమోదు ప్రక్రియ ప్రారంభం



కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 03 (భద్రాద్రి న్యూస్) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పిలుపునిచ్చారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత ఏనుగుల రాకేష్ రెడ్డి సూచనల మేరకు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ ఎన్రోల్మెంట్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... 2023 నవంబర్ 1 నాటికి ఏదైనా డిగ్రీ లేదా డిప్లొమా ఉత్తీర్ణులైన అర్హులైన పట్టభద్రులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు కోసం నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదు ప్రక్రియను ఉచితంగా నిర్వహిస్తున్నామని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులతో పాటు అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఓటర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు సమయానికి నమోదు చేసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు సంకుబాపన అనుదీప్, వేముల ప్రసాద్ బాబు, కరాటే శ్రీను, కన్ని, అన్వర్, పూర్ణ, మనోజ్, ఈమంది గణేష్, శివ, మదాసు పద్మ, షరీఫ్, అంబుల వేణు గోపాల్, జున్నరు రాజేష్ గౌడ్, షణ్ముఖ్, సోహెబ్, సచిన్, రాకేష్ రెడ్డి వేణు తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ కోసం తవ్వారు - రోడ్లు వేయడం మరిచారు

- గుంతలమయం రుద్రంపూర్, గౌతంపూర్ రహదారులు

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 03 (భద్రాద్రి న్యూస్) : సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ అధికారులు పైప్‌లైన్ పనుల కోసం రహదారులను తవ్వి పనులు పూర్తిచేసినా.. తిరిగి రోడ్లకు మరమ్మతులు చేపట్టకపోవడంతో రుద్రంపూర్, గౌతంపూర్ కార్మిక కాలనీల ప్రజలు కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. పలుచోట్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురైన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ఇటీవల నిర్వహించిన గ్రామసభలో ప్రజలు తమ ఇబ్బందులను రుద్రంపూర్ సర్పంచ్ బానోత్ కేస్లీ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై స్పందించిన సర్పంచ్ వెంటనే గుంతలను పూడ్చే చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రహదారులకు ఇరువైపులా కంకరతో కూడిన గ్రావెల్ పోసి గుంతలను పూడ్చే పనులను పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టారు. సర్పంచ్ బానోత్ కేస్లీ, పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఉప సర్పంచ్ తోటరాజు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. వార్డు సభ్యుడు శ్రీనివాస్‌తో పాటు పంచాయతీ సిబ్బంది పనుల్లో పాల్గొన్నారు. కొంతకాలంగా గుంతల రోడ్లతో నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు పంచాయతీ చేపట్టిన చర్యలతో తాత్కాలిక ఉపశమనం లభించనుంది. సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన సర్పంచ్, పంచాయతీ సిబ్బందికి కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అయితే పైప్‌లైన్ పనులు పూర్తయిన నేపథ్యంలో రహదారులకు శాశ్వత మరమ్మతులు చేపట్టి సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.



స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజం

- సింగరేణి వర్క్‌షాప్ హెచ్ఓడీ, డీజీఎం జే. క్రిస్టఫర్

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 03 (భద్రాద్రి న్యూస్) : సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న స్పెషల్ క్యాంపెయిన్--6లో భాగంగా ఏరియా వర్క్‌షాప్‌లో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. వర్క్‌షాప్ హెచ్ఓడీ, డీజీఎం జే. క్రిస్టఫర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగులు, అప్రెంటిసులు, డీఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సమర్థవంతంగా సేకరించి, తడి--పొడి చెత్తను వేరు చేయడం ద్వారా కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల మానవ ఆరోగ్యానికి హాని కలగకుండా, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతోపాటు పరిసరాలను నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మహాత్మాగాంధీ కలలుగన్న స్వచ్ఛ, ఆరోగ్యకర భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా శ్రమించాలన్నారు. సంవత్సరానికి 100 గంటలు, ప్రతిరోజూ కొంత సమయం శ్రమదానం కోసం కేటాయిస్తే స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ భారత్ లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. అనంతరం ఉద్యోగులు, కార్మికులు, అప్రెంటిసులు వీధి వీధికి, గ్రామ గ్రామానికి స్వచ్ఛతను విస్తరింపజేస్తూ స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగస్వాములవుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ ఇంజినీర్లు బి. శంకర్, టీ. అనిల్, ఐఎన్‌టీయూసీ ఫిట్ కార్యదర్శి ఎండీ సత్తార్ పాషా, సూపర్‌వైజర్లు యు.రమేష్‌బాబు, తారాచంద్, ఎస్‌డీ యాకూబుద్దీన్, మెంగని అశోక్, కరుణాకర్‌తో పాటు వర్క్‌షాప్ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, ఆల్‌ట్రేడ్ అప్రెంటిసులు, డీఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.



మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

– కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరివరపు లలితకుమారి

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 03 (భద్రాద్రి న్యూస్) : కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ కార్యక్రమం, పిండి మిల్లుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కేవీకేలో జరిగిన ఈ కార్యక్రమానికి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరివరపు లలితాకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలు సంప్రదాయ పనులతో పాటు ఆదాయాన్ని పెంచే స్వయం ఉపాధి, ఆదాయ వనరుల కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. కేవీకే అందిస్తున్న సాంకేతిక సేవలు, శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. మహిళలకు అవసరమైన నైపుణ్యాలను అందించడంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. కేవీకే భద్రాద్రి కొత్తగూడెం సీనియర్ సైంటిస్ట్, హెడ్ డాక్టర్ టి. భరత్ మాట్లాడుతూ... మహిళలకు అందుబాటులో ఉన్న వివిధ స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. టైలరింగ్, వర్మీ కంపోస్టు తయారీ, చిరుధాన్యాల ప్రాసెసింగ్, పుట్టగొడుగుల పెంపకం, కోళ్ల పెంపకం తదితర వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల ద్వారా మహిళలు అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో 3 ఇన్‌క్లైన్ సర్పంచ్ ప్రవల్లికతో పాటు సుమారు 60 మంది మహిళా రైతులు పాల్గొన్నారు. అనంతరం గుండాల మండలం, పోతిరెడ్డిగూడెం గ్రామాలకు చెందిన ఎంపికైన మహిళా లబ్ధిదారులకు పిండి మిల్లులను పంపిణీ చేశారు. ఈ పరికరాలను స్వయం ఉపాధి కార్యకలాపాలకు వినియోగించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.



వైరాలో ఘనంగా భక్తి గీతాల రాగ సాగరం పుస్తక ఆవిష్కరణ

– సంగీతం ద్వారా భగవంతుని ఆరాధించడమే భక్తి గీతాల ముఖ్య ఉద్దేశం

– చెరుకుపల్లి భక్తి గీతాల రాగసాగరం పుస్తకాలను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ

వైరా, అక్టోబర్ 3, (భద్రాద్రి న్యూస్) : వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ శ్రీ కోదండ రామాలయ కళావేదికలో శుక్రవారం ప్రముఖ రచయిత చెరుకు మల్లి వెంకటేశ్వరరావు రచించిన భక్తి గీతాలు రాగ సాగరం పుస్తక ఆవిష్కరణను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో ఎందరో మహానుభావులు తమ కీర్తనల ద్వారా భక్తి రసాన్ని పండించారని, భారతీయ సంస్కృతిలో, సనాతన ధర్మంలో అత్యంత ముఖ్యమైన భాగం లలిత కళల్లో ఒకటైన సంగీతం ద్వారా భగవంతుని ఆరాధించడమే భక్తి గీతాల ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు. చెరుకుమల్లి వెంకటేశ్వరరావు భక్తి గీతాలు రాగ సాగరం యూట్యూబ్ ద్వారా భక్తి గీతాలు ప్రజలకు అందించడం పట్ల ఆమె ప్రశంసించారు. అనంతరం నృత్య కళాభారతి, చెరుకుమల్లి భక్తి గీతాలను ఆవిష్కరించారు. నాట్య కలల పట్ల విశిష్ట సేవలందిస్తున్న నృత్య భూషణ్ అవార్డు గ్రహీత పివి నటరాజు లలిత కళలు ప్రోత్సహిస్తున్న సంగీత విద్వాంసులు మటుకుల హైమావతి, ప్రసాద్ వాయిద్య సహకారంతో సాగిన భక్తి సాగరం ద్వారా ప్రజలకు మరింత చేరువైన చెరుకుమల్లి వెంకటేశ్వరరావు నిర్మల దంపతులను ఘనంగా సత్కరించారు. సాయి మణికంఠ భక్తి బృందం, శ్రీ సాయి మణికంఠ భజన మండలి, వాసవి నటరాజ బృందం, నాగ సాయి నటరాజ వంశీల భక్తి గీతాలు ఆలపించారు. చెరుకు మల్లి వెంకటేశ్వరరావు ఆలపించిన నీ పూజ భక్తి గీతం ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు కే.దేవరాయలు, డాక్టర్ భూమేశ్వరరావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, కట్ట కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, నామ లక్ష్మీనారాయణ, లోక వేణు, లోక రమాదేవి, నూకల అన్నపూర్ణ 5, 12 వ వార్డ్ కౌన్సిలర్లు కట్ట స్వరూప రాణి, మాదినేని సునీత, భక్తి బృందం తదితరులు పాల్గొన్నారు.



దమ్మపేటలో వరుస దొంగతనాలు ఆందోళనకరం

భద్రాద్రి న్యూస్ । దమ్మపేట । అక్టోబర్ 3: దమ్మపేట మండలంలోని వివిధ గ్రామాల్లో వరుసగా జరుగుతున్న దొంగతనాలతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లల అర్జున్ అన్నారు. శనివారం సత్యవతి అధ్యక్షతన జరిగిన సీఐటీయూ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల పంట పొలాల్లో వ్యవసాయ మోటార్ల కేబుల్స్, వైర్లను రాత్రివేళ దొంగలు అపహరిస్తున్నారని తెలిపారు. వరుస దొంగతనాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు పోలీసులు తక్షణ చర్యలు చేపట్టి, ప్రజలకు భద్రత కల్పించాలని కోరారు.



పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో 9 పతకాలు సాధించిన కొత్తగూడెం పోలీసులు



కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 03 (భద్రాద్రి న్యూస్) : తెలంగాణ 5వ పోలీస్ స్పోర్ట్స్ ఆ గేమ్స్ మీట్--2026లో క్లస్టర్--సి విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 9 పతకాలు సాధించారు. ఇందులో 3 బంగారు, 3 వెండి, 3 కాంస్య పతకాలు ఉన్నాయి. టెన్నిస్ విభాగంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఈ. విజయ్ బాబు టెన్నిస్ డబుల్స్‌లో బంగారు పతకం, సింగిల్స్‌లో వెండి పతకం సాధించారు. ఆర్ఐ వెల్ఫేర్ కృష్ణారావు, సీఐ పాల్వంచ కె. సతీష్‌లు టెన్నిస్ ఓపెన్ డబుల్స్, 40ం డబుల్స్‌లో బంగారు పతకాలు సాధించారు. కృష్ణారావు ఓపెన్ సింగిల్స్‌లో కాంస్య పతకం, కె. సతీష్ 40ం సింగిల్స్‌లో వెండి పతకం సాధించారు.బ్యాడ్మింటన్ విభాగంలో పీసీ జి. ప్రవీణ్ ఓపెన్ మెన్ సింగిల్స్‌లో, డబ్ల్యూపీసీ కె. నాగస్వరూప ఓపెన్ ఉమెన్ సింగిల్స్‌లో కాంస్య పతకాలు సాధించారు. వీరిద్దరూ కలిసి మిక్స్‌డ్ డబుల్స్‌లో వెండి పతకం సాధించారు. జిల్లా పోలీస్ క్రీడాకారులు సాధించిన ఈ విజయాలపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా సేవలందిస్తూ, క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచి జిల్లాకు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు.

రియల్ హీరోకి గ్రీన్ సెల్యూట్

- 180 ప్రాణాలు కాపాడిన వీరుడి పేరిట మొక్క నాటిన 8 ఏళ్ల వనజీవి చౌహాన్



కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 03 (భద్రాద్రి న్యూస్) : మొక్కలు నాటడం కేవలం పర్యావరణ పరిరక్షణే కాదు అది ఒక గొప్ప వ్యక్తికి ఇచ్చే నిజమైన గౌరవం అని నిరూపించాడు 8 ఏళ్ల బాల ప్రకృతి ప్రేమికుడు వనజీవి విశ్వామిత్ర చౌహాన్. పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతు బాధ్యతగా వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో గత 1584 రోజులుగా క్రమం తప్పకుండా ప్రతిరోజూ మొక్కలు నాటుతున్న ఈ చిన్నారి ప్రకృతి ప్రేమికుడు మరో స్ఫూర్తిదాయక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. విద్యానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో అరుదైన తైవాన్ మామిడి మొక్కను నాటాడు. ఈ మొక్కను ఇటీవల జరిగిన విమాన ప్రమాదంలో 180 మంది ప్రయాణికుల ప్రాణాలను తన ధైర్యసాహసాలతో కాపాడిన రియల్ హీరో స్మిత్ మచ్చర్ కి అంకితం చేస్తున్నట్లు ప్రకటించాడు. ఈ సందర్భంగా విశ్వామిత్ర చౌహాన్ మాట్లాడుతూ... విమానంలో తోటి పైలెట్ కత్తిపోట్లకు గురైనా ధైర్యం కోల్పోకుండా ప్రయాణికులను రక్షించాలనే తపనతో వ్యవహరించిన మచ్చర్ తెగువకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని తన ప్రాణం పోతుందని తెలిసినా లెక్కచేయకుండా 180 కుటుంబాల్లో వెలుగులు నింపిన స్మిత్ మచ్చర్ నిజమైన హీరో ఆయన త్యాగం నేటి యువతకు దిక్సూచి. భారతదేశం గర్వించదగ్గ ఇలాంటి యువకుడికి యావత్ భారతావని సెల్యూట్ చేస్తోంది. ఆయన ధైర్యానికి గుర్తుగా ఈ మొక్క చిరకాలం బతికి ఎందరికో నీడనిస్తుంది స్ఫూర్తినిస్తుంది అని భావోద్వేగంగా కొనియాడాడు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



ఇంటర్నెట్ డెస్క్: అధిక రక్తపోటు ఉన్నవారు ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. సమతుల్య ఆహారంలో భాగంగా పండ్లను తీసుకోవడం మంచిది. ముఖ్యంగా పొటాషియం, ఫైబర్, ఇతర పోషకాలు ఎక్కువగా ఉండే పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు మంచిదా? నారింజ మంచిదా? అనే సందేహం చాలామందికి ఉంటుంది.

అరటిపండులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. నారింజలో విటమిన్ సి, ఫైబర్‌తో పాటు ఫ్లేవనాయిడ్లు వంటి సహజ పోషకాలు ఉంటాయి. అయితే ఈ రెండింటిలో ఒకదానిని మాత్రమే ఎంచుకోవాల్సిన అవసరం లేదు. రెండింటినీ సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు.

బీపీకి పొటాషియం ఎందుకు అవసరం?

శరీరంలో సోడియం స్థాయిని సమతుల్యం చేయడంలో పొటాషియం సహాయపడుతుంది. అదనపు సోడియంను మూత్రం ద్వారా బయటకు పంపడంలో, రక్తనాళాలు సక్రమంగా పనిచేయడంలో ఇది ఉపయోగపడుతుంది. అందుకే బీపీ నియంత్రణకు అనుకూలమైన ఆహారంలో పొటాషియం ఉండే పండ్లకు ప్రాధాన్యం ఉంటుంది.

అరటిపండులో పొటాషియం ఎక్కువ

ఒక మధ్యస్థ పరిమాణం ఉన్న అరటిపండులో సుమారు 400 మిల్లీగ్రాముల పొటాషియం ఉంటుంది. అయితే పండు పరిమాణాన్ని బట్టి ఈ మొత్తం మారవచ్చు. బీపీని నియంత్రించుకోవడానికి అవసరమైన పొటాషియంను ఆహారం ద్వారా పొందడంలో అరటిపండు ఉపయోగపడుతుంది. అయితే కేవలం అరటిపండ్లు తినడం వల్లే బీపీ తగ్గుతుందని చెప్పలేం.

నారింజలోనూ ముఖ్యమైన పోషకాలు

అరటిపండుతో పోలిస్తే నారింజలో పొటాషియం కొంత తక్కువగా ఉండవచ్చు. అయితే ఇందులో విటమిన్ సి, ఫోలేట్, ఫ్లేవనాయిడ్లు వంటి అనేక పోషకాలు ఉంటాయి. విటమిన్ సి శరీరంలోని యాంటీఆక్సిడెంట్ వ్యవస్థకు సహాయపడుతుంది. నారింజను జ్యూస్‌గా కాకుండా పండుగా తింటే ఫైబర్ కూడా లభిస్తుంది.

మరి అరటిపండా.. నారింజా?

బీపీ ఉన్నవారు ఈ రెండింటిలో ఒకదానినే ఎంచుకోవాల్సిన అవసరం లేదు. అరటిపండు ద్వారా పొటాషియం లభిస్తే.. నారింజ ద్వారా విటమిన్ సి, ఫైబర్, ఇతర పోషకాలు లభిస్తాయి. అరటిపండు, నారింజతో పాటు యాపిల్, కివీ, పుచ్చకాయ, అవకాడో వంటి పండ్లను కూడా వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవచ్చు.

పండ్లు తింటేనే బీపీ అదుపులోకి వస్తుందా?

కేవలం అరటిపండ్లు లేదా నారింజ తినడం వల్ల అధిక రక్తపోటు పూర్తిగా నియంత్రణలోకి రాదు. ఉప్పు తక్కువగా తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం కూడా ముఖ్యమే. వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలి.

ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది

– టీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సముద్రాల క్రాంతి



కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 03 (భద్రాద్రి న్యూస్) : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని టీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సముద్రాల క్రాంతి విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కోరత, మెలిక పసతుల సమస్యలను పరిష్కరించాలని, సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే తమ లక్ష్యమని టీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు డీ. వీరన్న తెలిపారు. మహిళల భద్రత, సామాజిక న్యాయం, యువతకు ఉపాధి అవకాశాల కోసం పోరాడతామని రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చైతన్య అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.